www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 239 | శుక్రవారం 3, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం






## రిజర్వేషన్లు ఉండాలంటే..
# కాంగ్రెస్ గెలవాలి

- ఆదివాసులపై బిజెపికి ప్రేమలేదు
- పోడు భూముల పరిష్కారంలో కెసిఆర్ నిర్లక్ష్యం
- ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం
- తుమ్మిడిహట్టిని నిర్లక్ష్యం చేసిన కెసిఆర్
- టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం
- ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

వివరాలు 2లో..

ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.



## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో సారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వార్త 2లో



## 6 లక్షల ఉద్యోగాలు తొలగించారు

### మోడీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు

వార్త 2లో

## రాహుల్‌ని ప్రధానిని చేసేందుకు పాక్ నేతలు తహతహలా డుతున్నారు : ప్రధాని



వార్త 2లో



## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని బాజిరెడ్డి అన్నారు.

వార్త 2లో

## నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం
కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్
బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు

వార్త 2లో



## ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్

### 9 వరకు నామినేషన్ల స్వీకరణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో నామినేషన్లు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరి స్తారు. మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసిం ది. మే 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించ నున్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో ఆమర తన ఎమ్మె ల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం-వరం గల్- నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామి నేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.



వార్త 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బాంబుల వర్షం

### మీ ఎమ్మెల్యే కేసీఆర్‌ను టీవీలో చూసి సంతోషపడాల్సిందే
### మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏకిపా రేస్తున్నారు. గురువారం కుక్నూర్ పల్లి మండల కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునందన్ రోడ్ షో నిర్వహిం చారు.



## బిజెపి రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం

మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా కలిసి మెలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నది.

వార్త 2లో

## కరెంట్ అడ్డుపెట్టుకుని దోచుకున్న దొంగ కెసిఆర్

- విద్యుత్ కొనుగోలులో అన్ని అక్రమాలే
- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే
- ఈ రెండు పార్టీలను ఏడు అడుగుల గోతిలో పాతాల్సిందే..
- మంత్రి పొంగులేటి

2లో

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వన్నీ దొంగ మాటలు అని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఆ రెండు పార్టీలను ఏడు అడుగుల లోతుల గొయ్యి తీసి పాతి పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు.




## రాష్ట్రంలో హీట్‌వేవ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. అంతటా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 44 డిగ్రీల టెంపరేచర్ నమోదు అయ్యింది. అయితే రానున్న రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశాలు ఉన్నట్లు భారతీయ వాతావరణ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రావణి తెలిపారు. తెలంగాణలో టెంపరేచర్లు పెరుగుతున్నట్లు ఆమె చెప్పారు. గత రెండు మూడు రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా హీట్‌వేవ్ బిల్డప్ అవుతోందని, అన్ని ప్రాంతాల్లోనూ 44 డిగ్రీలు నమోదు అవుతున్నట్లు ఆమె చెప్పారు. మరో నాలుగు రోజుల పాటు ఇలాంటి టెంపరేచర్లే కొనసాగనున్నట్లు శ్రావణి తెలిపారు. ఇవాళ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.

# 6 లక్షల ఉద్యోగాలు తొలగించారు

## మోడీ ప్రభుత్వంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లు తొలగించాలని నరేంద్ర మోదీ కుట్రకు తెరలేపారని విమర్శించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ప్రభుత్వ ఉద్యోగాలు లేవు, ఉన్న రిజర్వేషన్లను తొలగిస్తున్నారు. దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతుల నుంచి రిజర్వేషన్లు లాక్కొనేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రైవేటైజేషన్ పేరుతో బడుగుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం చేస్తుంది అని' రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. '2013లో 14 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఉండేవి. 2023కు వచ్చే సరికి ఆ ఉద్యోగాల సంఖ్య 8.4 లక్షలకు చేరుకున్నాయి. బీఎస్ఎన్ఎల్, సెయిల్, బీహెచ్ఈఎల్ తదితర కంపెనీల నుంచి దాదాపు 6 లక్షల ఉద్యోగులను తొలగించారు. అలా తొలగించిన వారంతా రిజర్వేషన్‌తో కొలువు పొందినవారే. రైల్వే వంటి సంస్థల్లో కాంట్రాక్టుపై పని కల్పిస్తున్నారు. కొందరు ఉద్యోగులను తొలగిస్తున్నారు. ప్రధాని మోదీ ఉద్దేశంలో ప్రైవేటీకరణ అనేది దేశ వనరులను దోచుకోవడం, దీంతో బడుగు, బలహీన వర్గాల రిజర్వేషన్లను దొంగిలించడం. కాంగ్రెస్ పార్టీ ఇస్తోన్న గ్యారంటీలతో ప్రభుత్వ రంగాలు బలోపేతం అవుతాయి. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు ఉపాధి లభిస్తోంది. 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తాం' అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# రాహుల్‌ని ప్రధానిని చేసేందుకు పాక్ నేతలు తహతహలాడుతున్నారు : ప్రధాని

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు పొరుగు దేశం పాకిస్థాన్ తహతహలాడు తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాహుల్‌పై పాక్ మాజీ మంత్రి ప్రశ ంసలు కురిపించిన నేపథ్యంలో మోదీ ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ఆనంద్ ప్రాంతంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ.. హస్తం పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలో కాం గ్రెస్ పార్టీ రోజురోజుకీ బలహీనపడుతుంటే.. అక్కడ పాకిస్థానీయులు మాత్రం కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ యువరాజుని (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) భారత ప్రధానిని చేయాలని పాక్ నేతలు తహతహలాడుతున్నారన్నారని ఆరోపించారు. రాహుల్ కోసం పాక్ నేతలు ప్రార్థిస్తున్నారని వ్యాఖ్యానించారు. దాయాదిదేశం పాకిస్థాన్‌కు కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్న బంధం ఇప్పుడు పూర్తిగా బట్టబయలైందని మోదీ పేర్కొన్నారు. కాగా, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై పాకిస్థాన్ మాజీ మంత్రి సీహెచ్ ఫవాద్ హుస్సేన్ పొగడ్తలు వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో రాహుల్ ప్రసంగించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. రాహుల్ మంచి ఫైర్ మీదున్నాడంటూ రాసుకొచ్చారు.

# లిక్కర్ కేసులో కవితకు మరోమారు నిరాశ

## బెయిల్ తీర్పు మే 6కు వాయిదా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. సీబీఐ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును మే 6కి వాయిదా వేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని జడ్జి కావేరి బవేజా గురువారం ప్రకటించారు. కాగా ఇదివరకే కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు వాయిదా పడింది. ఏప్రిల్ 22న తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. గురువారం జైలా లేదా బెయిలా అనేది తేలుతుందని అంతా భావించారు. కానీ కవితను నిరాశకు గురిచేస్తూ తీర్పును మరోసారి కోర్టు వాయిదా వేసింది. మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలని, అరెస్ట్ నుంచి విచారణ వరకు కవితకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని వాదనలు కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్‌గా ఉన్నందున ఎన్నికల్లో ప్రచారం కోసం బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసులకు అరెస్ట్ అవసరం లేదని, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని, మహిళగా ఆరోగ్యపరమైన కారణాలు పరిగణలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేయాలని కవిత న్యాయవాదులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు లాయర్లు వాదించారు. ఈ కేసుకు సంబంధించి చాలా విషయాలు కవితకు తెలుసునని, ఇతరులు ఇచ్చిన స్టేట్‌మెంట్స్, ఆధారాలపై ఆమెను విచారించినా నిజాలు చెప్పడం లేదని కోర్టుకు సీబీఐ న్యాయవాదులు తెలిపారు. హై పొలిటికల్ పవర్ ఉన్న కవిత ఈ కేసు దర్యాప్తును ఆధారాలు సాక్ష్యాలను ప్రభావితం చేయగలరని బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదించింది. ఇంతకు ముందు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కే కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పునిచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మార్చి 15న ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

## అభివృద్ధి బిఆర్ఎస్‌లోనే సాధ్యం: బాజిరెడ్డి

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కానీ నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని బాజిరెడ్డి అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భజలాలలు పెరిగాయ న్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్దాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించు కోవాలని సూచించారు.

## క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామికం..సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె క్రిశాంక్ అరెస్టు అప్రజాస్వామిక మని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా అని నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న ఈ కక్ష సాధింపులకు మూల్యం చెల్లించక తప్పదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. తన సంతకం ఫోర్జరీ చేయడంతోపాటు, ఫేక్ సర్క్యులర్ ప్రచారం చేసిన క్రిశాంక్, ఇతర బీఆర్ఎస్వీ నాయకులపై చర్యలు తీసుకోవాలని చీఫ్ వా÷-డన్గ÷న్ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# రిజర్వేషన్లు ఉండాలంటే..కాంగ్రెస్ గెలవాలి

**ఆదివాసులపై బిజెపికి ప్రేమలేదు**

**పోడు భూముల పరిష్కారంలో కెసిఆర్ నిర్లక్ష్యం**

**ఆదివాసీ మహిళ సుగుణకు టిక్కెట్ ఇచ్చాం**

**తుమ్మిడిహట్టిని నిర్లక్ష్యం చేసిన కెసిఆర్**

**టిక్కెట్ ఇవ్వకుండా సోయం బాపూరావుకు అవమానం**

**ఆదిలాబాద్ సభలో సిఎం రేవంత్ ఉద్ఘాటన**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఆదివాసులపై బీజేపీకి ప్రేమ లేదని, వారిపై వివక్ష చూపుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో సోయంబాపు రావు ఎంపీగా గెలిపిస్తే బీజేపీ ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఆదివాసుల పట్ల బీజేపీకి ప్రేమ ఉంటే ఇక్కడి ఎంపీకి ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదని నిలదీశారు. చివరికి సోయం బాపురావుకు బీజేపీ టికెట్ ఇవ్వకుండా అవమా నించిందని ధ్వజమెత్తారు. ఆసిఫాబాద్‌లో గురువారం రేవంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే బొజ్జు, ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ పాల్గొన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 'జనజాతర' భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పేదోళ్లను బీజేపీ అభ్యర్థి గొడం నగేష్ అవమానిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు జిల్లా అభివృద్ధికి ఏం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి సారిగా ఆదివాసీ మహిళకు ఎంపీగా అవకాశం ఇచ్చిందని తెలిపారు. మహిళలంతా కలిసి సుగుణను ఎంపీగా గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌లో సాగునీరు, పోడు భూముల సమస్య ఉందని చెప్పుకొచ్చారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. సీసీఐ మూతపడితే కేసీఆర్, మోదీ పట్టించుకో లేదని మండిపడ్డారు. జిల్లాలో చాలా వనరులు ఉన్నా.. ఎలాంటి అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. 3నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు. బలహీన వర్గాలకు కులగనణ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలియచేశారు. బీజేపీ పార్టీపై విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో రాజ్యాంగాన్ని మర్చేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ దేశంలో ఉన్న రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని విమర్శించారు. అందుకే 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు చేయలేదని తెలిపారు. రిజర్వేషన్లు రద్దు చేయాలన్న రహస్య ఒప్పందం నడిచిందని అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 8 రాష్ట్రాల ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అన్నారు. ఓటు వేసి రిజర్వేషన్ ను రద్దు చేయించుకుంటారా అని ప్రజలను అడిగారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలన్న కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఇవి మాట్లాడితే తనపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని రిజర్వేషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. కేసీఆర్ మోదీ తెలంగాణకు ఏం చేయలేదని ఆరోపించారు. సోయం బాపూరావును ఎంపీగా గెలిపిస్తే ఆదిలాబాద్ కు ఏం ఇచ్చారని ప్రశ్నించారు. ఆదిలాబద్ పార్లమెంట్ సీటును ఏ పార్టీ కూడా ఇంత వరకు మహిళకు ఇవ్వలేదని ఫస్ట్ టైం సోనియా గాంధీ ఆత్రం సుగుణకు ఇచ్చారని ఆమెను భారీ మెజారిటీతోని గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోను ఐదు గ్యారెంటీలు అమలు చేశామని తెలిపారు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# నీరుగార్చిన ఫోన్ ట్యాపింగ్ కేసు

**కెసిఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నం**

**కెసిఆర్ పంథాలోనే సిఎం రేవంత్**

**బిజెపి నేత బండి సంజయ్ ఆరోపణలు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫోన్ ట్యాపింగ్ కేసును తెలంగాణ ప్రభుత్వం నీరుగార్చిందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీపై ఎదురుదాడి చేస్తున్నాయని బీజేపీ సీనియర్ నేత, కరీంనగర్ ఎంపి అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో కేసీఆర్ మాదిరిగానే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పంథాను కొనసాగిస్తున్నారన్నారు. అతిపెద్ద ఉదాహరణ ఫోన్ ట్యాపింగ్ కేసు అని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలుచేశారు. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై అరెస్టులు, రిమాండ్‌లు అన్నీ జరిగాయని తెలిపారు. తీవ్రమైన ఈ కేసును నీరుగార్చేందుకు ప్రయత్నించారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. ఇందులో కరీంనగర్ మంత్రి హస్తం ఉందన్నారు. అనేక ఆరోపణలపై సిట్‌లు వేయడం.. మూసివేయడం సాధారణంగా మారింది. ఇది దేశ భద్రతకు సంబంధించిన విషయం. పెద్దల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు రాధాకిషన్‌రావు చెప్పారు. ఇందులో నేను, రేవంత్‌రెడ్డి కూడా బాధితులమే. ఇదంతా అసెంబ్లీ ఎన్నికల నుంచి జరుగుతోంది. నా కుటుంబ సభ్యులు, సిబ్బంది ఫోన్లనూ ట్యాప్ చేశారు. ఇందులో హరీశ్‌రావు కూడా బాధితుడే. 317జీవో, టీఎస్‌పీఎస్సీ సమయంలో నన్ను అరెస్టు చేయడానికి కారణం ఫోన్ ట్యాపింగ్. దీంతో కేసీఆర్, కేటీఆర్‌కు సంబంధం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రజల ముందు వాస్తవాలను పెట్టడం లేదు. ఆ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే దీనిపై విచారణ జరిపించాలి. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలి. సీబీఐకి ఇవ్వకపోతే ఈ కుంభకోణంతో హస్తం పార్టీకి సంబంధం ఉన్నట్లే' అని బండి సంజయ్ అన్నారు.వ్యవస్థను భ్రష్టు పట్టించిన, వ్యక్తిగత స్వేచ్ఛపై దాడి చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని.. గతంలో డ్రగ్స్, మియాపూర్ భూములు, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ కేసును మూసివేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తతంగమంతా సిరిసిల్ల కేంద్రంగా జరిగింది .. ఇవన్నీ బయటకు రావడంతో కేసీఆర్ కుటుంబం కరీంనగర్ లోని ఓ మంత్రితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబమిచ్చే సలహా సూచనలకు అనుగుణంగా సదరు మంత్రి పని చేస్తున్నారని.. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేశామని నిందితుడు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని గుర్తు చేసారు. రాధాకిషన్ రావు ఇచ్చిన స్టేట్ మెంట్ కన్ఫెష సర్టి÷డ్ కాపీని బండి సంజయ్ మీడియాకు ప్రదర్శించారు. ఫోన్ ట్యాపింగ్ లో తాను, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బాధితులమని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై పోరాడింది, ఫాంహౌజ్ నుండి ధర్నా చౌక్ కు కేసీఆర్ గుంజుకొచ్చేలా చేశాననే కోపంతో నన్ను టార్గెట్ చేశారన్నారు. ఒక అధికారి నా వద్దకు వచ్చి నాతోపాటు మా కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను ట్యాపింగ్ చేశారని చెప్పారని.. నేను వాడే సిమ్ కార్డును డూప్ సిమ్ తీసుకుని నా ఫోన్లన్నీ ట్యాప్ చేశారన్నారు. మా ఇంటి వద్దనున్న పెట్రోల్ బంక్ సమీపంలో, టెంపుల్ సమీపంలో వాహనాలను ఉంచి ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నుండే రాధాకిషన్ రావు, ప్రభాకర్ రావు కరీంనగర్ లో మకాం వేసి మా ఫోన్లు ట్యాప్ చేశారన్నారు. రాధాకిషన్ రావు ప్రతిమ హోటల్ లోని 314 రూంలో ఉంటూ తన ఫోన్ తో పాటు పెద్దపల్లి, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయడంతో వాళ్ల పైసలు పట్టుకున్నారని గుర్తు చేశారు. ఇదంతా కేసీఆర్ తో జిల్లా మంత్రి కుమ్మక్కై సాగించిన కుట్ర ఇదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అసలు నిందితుడు, ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారా ఈ తతంగమంతా నడిపారన్నారు. అసలు కథ ఏందంటే ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ద్వారానే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తున్నారని స్పష్టం చేసారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు టిక్కెట్ రావడానికి ప్రధాన కారకుడు ప్రభాకర్ రాన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కు కాంగ్రెస్ కు సంబంధం లేదు.. ఆయన కార్యకర్త కానేకాదు... ఏనాడు ఉద్యమాల్లో పాల్గొనలేదు..అసెంబ్లీ ఎన్నికల నుండే రాజేందర్ రావును ప్రభాకర్ రావు తెర ముందుకు తీసుకొచ్చారన్నారు. కోట్ల రూపాయలు రాజేందర్ రావు ద్వారా అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు డబ్బులు ఇప్పించారని బండి సంజయ్ ?రోపించారు. రాష్ట్ర వ్యవహారాలు చూసే కాంగ్రెస్ నేతలకు కూడా కోట్ల రూపాయలు ముట్టజెప్పించారని.. కరీంనగర్ పార్లమెంట్ టిక్కెట్ వేరొకరు ఆశిస్తున్నప్పటికీ.. ఆయనకు సీఎంకు పూర్తి మద్దతు ఇచ్చినప్పటికీ ఈ తతంగం నడపడంవల్లే ఆయనకు టిక్కెట్ రాలేదన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈ విషయం తెలియదా? డబ్బులు ముట్టజెప్పారనే దీనిపై స్పందించడం లేదా? చెప్పాలన్నారు. కేసీఆర్ ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు స్టేట్ మెంట్ ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకు కేసీఆర్ పై చర్యలెందుకు తీసుకోలేదో చెప్పాలన్నారు.

# బిజెపి రిజర్వేషన్ల రద్దు ముమ్మాటికీ నిజం

**మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

మళ్లీ బీజే అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా మోతెలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా కలిసి మెలిసి ఉంటున్న భారతీయుల మధ్య బీజేపీ చిచ్చు పెడుతున్నది. మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఆ పార్టీ అధికారంలోకి రావాలని చూస్తున్నది. మరోసారి అవకాశం ఇస్తే దేశాన్నే అమ్ముకుంటారని విమర్శించారు. రిజర్వేషన్ల పరిరక్షణ, అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపిం చాలన్నారు. ఆయన వెంట నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తదితరులు ఉన్నారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కోదాడను అభివృద్ధి చేసిందేమీ లేదని విమర్శించారు. జీజేపీ మతాన్ని అడ్డుపెట్టుకుని విద్వేషాలను సృష్టస్తుందని.. ఆ పార్టీకి మరో అవకాశం ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తుందని చెప్పారు. పదేళ్ళుగా బీజేపీ ప్రచారానికే పరిమితం అయ్యిందని చేసిందేమీ లేదని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాము 11 మంది కలిసి క్రికెట్ జట్టుగా ఏర్పడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నామని చెప్పారు మంత్రి ఉత్తమ్. తన కంటే గొప్పగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పార్లమెంట్ లో ప్రజల తరపున పోరాడుతాడన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి రఘువీర్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు తదితరులు హాజరయ్యారు.

## కెసిఆర్‌పై ఎన్నికల ప్రచార నిషేధం

## మోడీ,రేవంత్‌ల కుట్ర అన్న జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించడం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికుట్రలో భాగమేనని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ప్రచార నిషేధం, ఓటుకి నోటు కేసుపై ఎమ్మెల్యే స్పందించారు. మోదీ మత విద్వేషాలు, సీఎం రేవంత్ విద్వేష ప్రసంగాలు, ఫేక్ వీడియోలు ఈసీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ బస్సు యాత్రతో రేవంత్, మోదీకి వణుకుడు మొదలైంది.ఆరు యాత్రలతోనే ఇద్దరి కాళ్ల కింద భూమి కంపిస్తుందన్నారు. ఇద్దరు కుట్ర చేసి కేసీఆర్ ప్రచారం ఆపేలా కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ వెంట ప్రజా ప్రభంజనం చూసి భయపడుతూ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ని అడ్డుకోవడంతో ప్రచారానికి మించి రెట్టింపు ప్రజా మద్దతు వస్తుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బాంబుల వర్షం

**మీ ఎమ్మెల్యే కేసీఆర్‌ను టీవీలో చూసి సంతోషపడాల్సిందే**

**మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు**

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఏకిపా రేస్తున్నారు. గురువారం కుక్నూర్ పల్లి మండల కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునందన్ రోడ్ షో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవితతో పాటు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కూలీలకు ఉపాధి హామీ పథకం కింద 157 రూపాయలు ఇస్తే మోదీ ప్రభుత్వం వచ్చాక 300 రూపాయలు ఉపాధి హామికింద డబ్బులు పెంచడం జరిగిందన్నారు. "మీ ఎమ్మెల్యే కేసీఆర్‌ను మీరు టీవీలో చూసి సంతోషపడాలి తప్ప ఇంతవరకు ఆయన మీ దగ్గరకు రాలేదు. బతుకమ్మ ఆడితే పైసలు వస్తలేవని చెల్లె ఢిల్లీ పోయి సారా దుకాణం దందా మొదలుపెట్టింది" అంటూ కవితపై సెటైర్ విసిరారు. రేవంత్ రెడ్డిని నమ్మి గెలిపించుకుంటే 4వేల పెన్షన్ ఇంతవరకు రాలేదని విమర్శించారు. చెయ్యి గుర్తుకు ఓటు వేస్తే తల మీద మొండి చెయ్యి పెట్టారు కానీ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదన్నారు. సూటుకేసుల ఆశతో వెంకట్రామిరెడ్డి వెంట హరీష్ రావు తిరుగుతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 10 సంవత్సరాల మోదీ పాలనలో దేశం చల్లగా ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే బాంబుల వర్షం కురుస్తదని ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు వ్యాఖ్యలు చేశారు.

# కరెంట్ అడ్డుపెట్టుకుని దోచుకున్న దొంగ కెసిఆర్

**విద్యుత్ కొనుగొలులో అన్ని అక్రమాలే**

**బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే**

**ఈ రెండు పార్టీలను ఏడు అడుగుల గోతిలో పాతాల్సిందే..**

**మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వన్ని దొంగ మాటలు అని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని ఆ రెండు పార్టీలను ఏడు అడుగుల లోతుల గొయ్యి తీసి పాతి పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం దమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ నేడు నిర్వహించిన కార్నర్ మీటింగ్ మంత్రి మాట్లాడుతూ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో మోసం చేసిన బీజేపీని కెసిఆర్ ఎందుకు నిలదీయలేదన్నారు. బీజేపీని ప్రశ్నిస్తే జైల్లో పెడతారని కెసిఆర్ కు భయమన్నారు. పగలు తిట్టుకోవడం రాత్రిపూట బతిమాలు కోవటం కెసిఆర్ కు అలవాటంటూ వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాదు దేశంలో ఒక్క సీటు రాని కేసీఆర్ ఖమ్మంలో నామా గెలిస్తే కేంద్ర మంత్రి ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. దీంతో బీజేపీతో పొత్తు ఉందని చెప్పకనే చెబుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ మంచినీళ్ల కోసం ఇబ్బంది పడొద్దన్నారు. తన నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా ఇబ్బంది పడనీయకుండా చూసుకునే బాధ్యత నాది అన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది అంటున్న కేసీఆర్.. మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు మూడు రూపాయల యూనిట్ని 20 రూపాయిలకు కెసిఆర్ కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం యూనిటీ మూడు రూపాయల 50 పైసలకే కరెంటు కొంటున్నామన్నారు. కరెంటుని అడ్డం పెట్టుకొని అడ్డంగా దోచుకుంది కేసీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు.

# అధికారం కోసం అబద్దాల హామీలిస్తుండ్లు

## కాంగ్రెస్‌ను ఒక్కసారి నమ్మి మోసపోయినం
## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆలోచన చేయాలే.. నిమ్మల నవీన్ రెడ్డి



**అక్షిత న్యూస్ మాడుగులపల్లి :**

అధికారం కోసం ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెస్సోళ్లు సిద్దంగా ఉంటారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి అన్నారు. నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సైనికులుగా పనిచేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని, నీళ్లు,కరెంటు లేక ఆగమయ్యారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు, అమలుకు సాధ్యం కాని పథకాలను నమ్మి ఓటు వేస్తే ఆగమైపోక తప్పదన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే నల్గొండ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని ఆశీర్వదించాలని, గతంలో తన సొంత నిధితో ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి అని ఆయన అన్నారు. ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మన్నెక్రిశాంక్ అరెస్ట్ అక్రమం

### - బి ఆర్ ఎస్ వి నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్ యాదవ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



బీఆర్ఎస్ ను రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులతో బెదిరించి ఎన్నికల్లో లబ్ధిపొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నది. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరం కాదు అని. ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేతపై సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్లు ఉంచారంటూ అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు.ఈ సందర్భంగా అక్రమంగా అరెస్ట్ చేసిన మన్నెక్రిశాంక్, తక్షణమే విడుదల చేయాలి డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులను అడ్డుకొని తగిన బుద్ది చెప్తామని అన్నారు.

# భూత్ ఇన్చార్జిలు అధ్యక్షులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించిన జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొ మొద్దు లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ ఎం.పీ అభ్యర్థి ఈటల రాజేంద్ర కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురువారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ బిజెపి పార్టీ బూత్ ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులతో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత దేశంలో మోడీ ని మరొకసారి ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రజ లంతా భారతీయ జనతా పార్టీ పట్ల సహనకులంగా ఉన్నారని మరియు దేశం అభివృద్ధి కొరకు మరొకసారి మోడీ ని గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని అందులో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంఛార్జిలు , బూత్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారి మెజార్టీతో గెలిపించుకుంటాం.. కొత్తపేట సోషల్ మీడియా ఇటికల యాదగిరి



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

రాబోయే మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం :కొత్తపేట సోషన్ మీడియా అధ్యక్షులు ఇటికల యాదగిరి.గౌరవ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నేతృత్వంలో ఎల్.బి.నగర్ నియోజక వర్గం నందు మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు .గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తరువాత ప్రజా సమస్యలు గాలికి వదిలేయడం జరిగింది అని అన్నారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారు అని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నాం





### -కాంగ్రెస్ మోసంతో ప్రజలు ఆలోచనలో పడ్డారు
### -బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ మోసం వల్ల ప్రజల్లో మార్పు వచ్చింది. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై గడప గడపకు వెళ్లి తలుపు తట్టి ప్రజలతో ఏకమై మంచి మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన ఖమ్మం టూ టౌన్ ఏరియా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమయం తక్కువగా ఉన్నందున అందరం కష్టపడి పని చేద్దామని చెప్పారు.జిల్లాలో కేసీఆర్ సభలు సక్సెస్ అయ్యాయని ప్రజలు ఆలోచనలో పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ చేసిన మోసంపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోందని పేర్కొన్నారు.మంచి వాతావరణం ఉందని బూత్ స్థాయిలో రాత్రిం బవళ్ళు కష్టపడి పని చేయాలన్నారు. కార్యకర్తలే కథానాయకులని కష్టించి పని చేస్తే టూ టౌన్ లో మంచి మెజార్టీ ఖాయమన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు మంచి మెజార్టీతో గెలవబోతున్నారని చెప్పారు. 13 న జరిగే ఎన్నికల్లో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించి ఆలోచనలో పడ్డారని వారిని వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో కలిసి ఓట్లు రాబట్టాలని అన్నారు ప్రజలు కార్యకర్తల వల్లే నాయకులకు పదవులని అన్నారు పార్టీ ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకుని ప్రజల్లో ఎదగాలన్నారు.రాష్ట్రంలో 12 ఎంపీ సీట్లను గెలవబోతున్నట్లు పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ సభలకు వచ్చిన జనాన్ని చూసి కాంగ్రెస్ కు వణుకు పుట్టిందన్నారు.అన్ని వర్గాల్లో కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ప్రతి ఇంటికి వెళ్లి వారిని కదిలించాలని అన్నారు.ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలని వారితో కలిసి పని చేస్తే నామ మంచి మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా ప్రయోజనాలు నెరవేరాలన్నా నామ నాగేశ్వరరావు గెలుపు తప్పనిసరన్నారు. నామ గెలిస్తే ఇక్కడే ప్రజల మధ్య ఉంటారని, కానీ ఆ పార్టీ అభ్యర్థి ఎక్కడుంటారో తెలియని దుస్థితి నెలకొందన్నారు.ఈసీ ద్వారా కేసీఆర్ కు నోటీస్ ఇప్పించి కావాలనే ఆయన్ని 48 గంటల పాటు మాట్లాడకుండా నిర్బంధం చేసారని పేర్కొన్నారు. బీసీ కి రెండోసారి రాజ్యసభ ఇచ్చి గౌరవించిన కేసీఆర్ రుణాన్ని బీసీలంతా తీర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు శీలంశెట్టి వీరభద్రం బుర్రి వెంకట్ పొన్నం వెంకటేశ్వర్లు వెంకటరమణ మోతారపు సుధాకర్ దోరేపల్లి శ్వేత పగడాల శ్రీదేవి వినయ్ పార్థసారధి తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేస్తున్నమాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ ముద్ద గౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా గురువారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ సామనగర్, శ్రీ సిద్ధివినాయక కాలని,సిబిఐ కాలని ,విజయనగర్ కాలని , ఆఫీసర్స్ కాలని , గాంధినగర్ , శ్రీరమనగర్,అనంతవేణి కాలని లలో మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించరు ఈ ఎన్నికల ప్రచారం పాల్గొని ఇంటింటికి వెళ్ళి హస్తం గుర్తుకు ఓటు వేసి శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

# వరంగల్ ఎంజీఎం మార్చురీ లో పని చేయని ఫ్రీజర్లు దుర్గంధ భరితంగా మృతదేహాలు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎంజీఎం మార్చురీలో దారుణంగా పరిస్థితులు.అసౌకర్యాలతో ఆగమాగం..భద్రపరిచే ఫ్రీజర్లు పనిచేయక గబ్బు కొడుతున్న పోస్టుమార్టం గదులు.కనీస వసతులు లేక ఇబ్బంది పడుతున్న సిబ్బంది.కుళ్లిపోయి పురుగులు పడుతున్న అనాథ మృతదేహాలు.రక్తంతో కూడుకున్న గదులు.దుర్గంధంతో ముక్కుమూసుకునే పరిస్థితి.మార్చురీకి రావాలంటేనే జంకుతున్న మృతుల కుటుంబాలు.ఉన్నతాధికారులు స్పందించి వసతులు కల్పించాలని మృతుల సంబంధీకులు డిమాండ్ చేస్తున్నారు.

# మరోసారి మోడీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్ రద్దు చేయడం ఖాయం

### టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ , మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

మోడీ చెప్పే గ్యారెంటీ అంటే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడమేనని టిపిసిసి క్యాంపెయిన్. కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డితో పాటు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, సుజాత నాయక్, గజ్జి భాస్కర్ యాదవ్ తో కలిసి మధుయాష్కి గౌడ్ గురువారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మర%అ%సారి కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయడం, రిజర్వేషన్లు ఎత్తివేయడం జరుగుతుందన్న ఆరోపించారు. పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకు చేసింది ఏమీ లేదన్నారు. మోడీ ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదని రూ. 75 లక్షల నల్లధనం తీసుకొస్తానన్న మాట నీటిమూటలయ్యాయి అన్నారు. 57 లక్షల కోట్లు ఉన్న అప్పును 180 లక్షల కోట్లకు తీసుకెళ్లాడని విమర్శించారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనను మెచ్చి ఇతర పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన 100 రోజులనే మెట్రో విస్తరణ, మూసి సుందరీకరణ నిర్ణయాలు తీసుకొని ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ కలిసి వస్తున్నాయని.. వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మెచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. నాపై కొందరు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, డివిజన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్లో చేరినట్లు పేర్కొన్నారు.



# ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కొండ్లె రవికుమార్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూర్యాపేట జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కొండ్లె రవికుమార్ అన్నారు. కోదాడ పట్టణంలో ఈరోజు గురువారం శ్రీనివాస్ నగర్ లో పోలింగ్ బూత్ అధ్యక్షుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో 400 పార్లమెంటు సీట్లు గెలుస్తుందని అందులో నల్లగొండ ఉంటుందని అన్నారు. అభ్యర్థి విజయంలో పోలింగ్ బూత్ అధ్యక్షుల పాత్ర చాలా కీలకమైనది అన్నారు వార్డులలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల వాల్పోస్టర్లను ప్రజలకు వివరిస్తూ అందజేయడం జరిగింది అన్నారు పోలింగ్ బూత్ అధ్యక్షులు ఈ 12 రోజులు భాజాపా పార్టీ గెలుపుకు సమయమును కేటాయించి అహర్నిశలు కృషి చేయాలి అన్నారు. ప్రతి రోజు మీ పోలింగ్ బూత్ ఏరియాలో ఉన్న ప్రతి వ్యక్తిని కలవాలి అని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ప్రతి ఓటర్ కు తెలియపరచాలి అన్నారు.



మోడీ తీసుకున్న సంచల నిర్ణయాలు పార్టీ విజయానికి ఎంతో తోడ్పడుతాయి అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలింగ్ అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాస్. కొండపల్లి నాగమణి. పంది వెంకటరమణ. కొదుముల కళావతి. హితీష్. నవీన్ కుమార్ చారి. చింతకాయల అజయ్ యాదవ్. కనుమలపూడి శ్రీహరి. గడ్డం శ్రీనివాస్ గోదేశి లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# మోడీ గ్యారెంటీలు ప్రచార ఆర్భాటమే

పద్దెనిమిదవ సార్వత్రిక ఎన్నికలు 2024 ఏప్రిల్ 19 నుండి జూన్ 2 వరకు 7 విడతలుగా జరుగుతున్నాయి. తిరిగి మూడవసారి అధికారం చేపట్టడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని బిజెపి కూటమి 'మోడీ గ్యారంటీల' పేరుతో విస్తృత ప్రచారం చేస్తున్నది. ప్రధాన ప్రచార, ప్రసార సాధనాలను వినియోగించడమేకాక, వారి సొంత సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారం వెగటు పుట్టిస్తున్నది. గత పది సంవత్సరాలలో జరగని కృషిని జరిగినట్లు చెప్పడంతోపాటు 2047 నాటికి 'వికసిత భారత్' ఏర్పాటు చేస్తామని చెబుతున్నది. ప్రస్తుతం దేశం 'ఆత్మనిర్భర్ భారత్' (స్వయం పోషకత్వ దేశం)గా మారిందని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. 144 కోట్ల జనాభాలో నేటికీ దారిద్ర్య రేఖకు దిగువన 30 శాతం మంది ప్రజలు వున్నట్లు ఆర్‌బిఐ మాజీ అధ్యక్షులు రంగరాజన్ నేతృత్వంలోని కమిషన్ చెబుతుండగా, మోడీ ప్రభుత్వం తమ 10 సంవత్సరాల పాలనలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుండి ఎగువకు తెచ్చామని చెప్పింది. అదే సందర్భంలో 81 కోట్ల మందికి రానున్న 5 సంవత్సరాలలో నెలకు 5 కిలోల చొప్పున ఉచిత ఆహార పంపిణీ చేస్తామని వాగ్దానం చేసింది. ఈ పథకం ద్వారా పరోక్షంగా దారిద్ర్యం ఉన్నట్లు అంగీకరించడమే. బిజెపి పాలనలో 1 శాతం కార్పొరేట్లకు 40 శాతం దేశ సంపద పోగు బడినట్లు, 50 శాతం అట్టడుగు జనాభా చేతిలో 3 శాతం సంపద మాత్రమే ఉందని 'ఆక్స్‌ఫామ్' నివేదిక వెల్లడించింది. 2020 నాటికి దేశంలో శత కోటీశ్వరులు 102 నుండి 1695కు పెరిగారు. దేశ ఆర్థిక సంపద కార్పొరేట్ల చేతులలో బంధీ అయిందని చెప్పడానికి




ఇంతకు మించిన ఉదాహరణ అవసరం లేదు. మోడీ గ్యారెంటీల పేరుతో జరిగిన అభివృద్ధి ఈ విధంగా (పట్టిక) వుంది.

పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం ఆట కట్టిస్తామన్నారు మోడీ. 1000, 2000 నోట్ల రద్దు వలన 99 శాతం నోట్లు బ్యాంకులకు వచ్చినప్పటికి 'బ్లాక్ మనీ' మాత్రం రాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. కానీ గత ప్రభుత్వ ఉద్యోగాలలో 50 శాతం కోత పెట్టారు. దేశ ఉద్యోగిత పెంచుతామన్నారు. కానీ ప్రపంచంలోకెల్లా అతి తక్కువ ఉద్యోగిత మన దేశంలోనే వున్నది. నిత్యావసర సరుకుల ధరలు పెరగడం వలన ఆకలి సూచీలో మన దేశం 111వ స్థానానికి చేరింది. మహిళల రక్షణకు పెద్ద పీట వేస్తామన్నారు. కానీ మణిపూర్ మహిళలపై అత్యాచారాలు, హత్యలు, మహిళా రెజ్లర్లపై బిజెపి ఎం.పి బ్రిజ్‌భూషణ్ లైంగిక దాడులు%ౌ%మచ్చుకు కొన్ని మాత్రమే. అవినీతిని అంతం చేస్తామని బీరాలు పలికారు. రూ.16 వేల కోట్ల ఎన్నికల బాండ్లలో బిజెపికి రూ.8250 కోట్లు వచ్చాయి. బాండ్లు ఇచ్చిన వారికి వాణిజ్య లైసెన్స్‌లు, కాంట్రాక్ట్‌లు అందించడంలో 'క్విడ్ ప్రో కో'గా సహకరించారు. ఇ.డి పెట్టిన కేసులలో 0.42 శాతం మాత్రమే పరిష్కారం అయ్యాయి. పైగా ఇ.డి ని 140 రకాల నేరాలకు విస్తరించారు. 2014-2022 మధ్య అరెస్టయిన 121 మంది రాజకీయ నాయకులలో 115 మంది ప్రతిపక్ష నేతలే కావడం గమనార్హం. ఎన్నికలలో ధన ప్రవాహాన్ని కట్టడి చేస్తామన్నారు. 2024 ఏప్రిల్ 17 నాటికి దేశంలో రూ.4,600 కోట్లు పట్టుకున్నారు. అంటే సగటున రోజుకు రూ.100 కోట్లు చొప్పున పట్టుకున్నారు. పట్టుబడని డబ్బు ఇంతకు నాలుగు రెట్లు ఓటర్లకు చేరవేయడానికి పాలక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి.

అభివృద్ధి ఏదీ!

డబుల్ ఇంజన్ సర్కార్ పేర బిజెపి పాలిత రాష్ట్రాలలో అభివృద్ధి బాగా జరిగినట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. దారిద్ర్యం, నిరుద్యోగం పెరగడమేకాక శాంతిభద్రతల సమస్య తీవ్రంగా ఉంది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో భాగంగా 'వాషింగ్ మెషీన్' విధానాన్ని అమలు జరుపుతున్నది. అంటే వేల కోట్ల రూపాయలు మింగేసిన అవినీతిపరులు తమ పార్టీలోకి వచ్చాక వారి అవినీతి ఆరోపణలను తొలగించి వేస్తున్నారు. అశోక్ చౌహాన్ (కార్గిల్ ఇళ్ల కుంభకోణం), అజిత్ పవార్ (రూ.25 వేల కోట్లు), నవీన్ జిందాల్ (ఎన్నికల బాండ్లు), గాలి జనార్ధన్‌రెడ్డి (వేల కోట్ల ఐరన్ ఓర్), తపస్ రారు, సువేందు రారు లాంటి 60 మందికి వాషింగ్ మెషీన్ పథకం కింద అవినీతి నేరాలను తొలగించారు. ఇప్పటికీ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తోపాటు అనేకమంది ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా జైలులో పెట్టారు. మాజీ ముఖ్యమంత్రి మధు కొడాను అక్రమ గనుల కేసులో అరెస్టు చేసి అతని భార్యను బిజెపిలో చేర్చుకుని కేసు ఉప సంహరింపజేశారు.

రాజ్యాంగ హననం

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాజేసి, ప్రాథమిక హక్కులను హరించి వేస్తున్నారు. 370 ఆర్టికల్ సవరణతో జమ్ము కాశ్మీర్ శాసన సభను రద్దు చేసి రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విడగొట్టారు. రాష్ట్రాల పన్ను ఆదాయాన్ని తగ్గించడానికి, ముఖ్యం గా బిజెపి యేతర రాష్ట్రాల ఆదాయాన్ని దెబ్బ కొట్టడానికి ఒకే పన్ను విధానం 'జిఎస్‌టి' తెచ్చింది. బ్యాంకులకు రూ. వేల కోట్లు ఎగనామం పెట్టిన కార్పొరేట్లకు తిరిగి రుణాలు ఇవ్వడానికి బ్యాంకుల సవరణ చట్టం ద్వారా 27 బ్యాంకులను 12 గ్రూపులుగా మార్చారు. అక్రమ లావాదేవీలతో అధిక ఆదాయాన్ని ప్రకటించిన అదానీ సంస్థలపై అమెరికన్ సంస్థ హిండెన్ బర్గ్ చేసిన పరిశోధనలను పార్లమెంట్‌లో చర్చించడానికి మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని రాజ్యాంగ విరుద్ధంగా కొనసాగిస్తున్నది. ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే టారిఫ్, ఒకే ఛానల్ పేరుతో విద్యా విధానాన్ని, విద్యుత్‌శక్తిని, మీడియాను కేంద్రం అధీనంలోకి తీసుకున్నది. త్రిశూలం పేర ఇ.డి, ఐ.టి, సిబిఐ సంస్థలతో ప్రతిపక్షాలపై దాడులు సాగిస్తున్నది. ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. అక్రమంగా ఉపా చట్టం కింద మేధావులను అరెస్టు చేశారు. అంతేగాక వారికి వ్యతిరేకంగా రాసిన 60 మంది జర్నలిస్టులు హత్యలకు గురయ్యారు. న్యూస్ క్లిక్ సంస్థ ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థను జైలులో పెట్టారు. రాష్ట్రాల హక్కులను కాజేసే విధంగా రాజ్యాంగ చట్ట సవరణలు చేశారు.

# కెఎస్‌బి లిమిటెడ్‌కు రూ.43 కోట్ల లాభాలు

KSB

హైదరాబాద్ :

పంపుల తయారీ కంపెనీ కెఎస్‌బి లిమిటెడ్ 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 7.75 శాతం వృద్ధితో రూ.43.1 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.40 కోట్ల లాభాలు నమోదు చేసింది. కెఎస్‌బి జనవరి నుంచి డిసెంబర్ కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా భావిస్తుంది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ రూ.489.6 కోట్ల నుంచి రూ.544.2 కోట్లకు పెరిగింది.

## ఎంఎఫ్ జాయింట్ ఖాతాలకు నామీని తప్పనిసరి కాదు : సెబీ కొత్త నిర్ణయం

ముంబయి:

మ్యూచువల్ ఫండ్‌లో సంయుక్తంగా నిర్వహించే ఖాతాలకు నామినీ ఎంపిక తప్పనిసరి ఏమీ కాదని సెబీ స్పష్టం చేసింది. ఎంఎఫ్‌ల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేసే ఉద్దేశ్యంతో సెబీ ఈ నిర్ణయం తీసుకుంది. ఎవరైనా ఒకరికి జరగకూడనిది జరిగిన సమయంలో నిధుల బదిలీ సహా ఇతర ప్రక్రియలు సులువవుతాయని పేర్కొంది. జీవించి ఉన్న సభ్యుడిని నామినీగా చేర్చడాన్ని ఈ నిబంధన అవకాశం కల్పిస్తుందని సెబీ పేర్కొంది. అదే విధంగా కమొడిటీ, విదేశీ పెట్టుబడుల పర్యవేక్షణకు ఒకే ఫండ్ మేనేజర్ ఉండటానికి ఫండ్ హౌస్‌లకు అనుమతించింది.

SEBI

# కళ్లు చెదిరే జిఎస్‌టి వసూళ్లు




## ఏప్రిల్‌లో రూ.2.10 లక్షల కోట్లు

## ఆల్‌టైం రికార్డ్ రాబడి

న్యూఢిల్లీ :

దేశంలో రికార్డ్ స్థాయిలో అమాంతం పెరిగిన పన్ను వసూళ్లు ప్రభుత్వ ఖజానాను నింపివేస్తున్నాయి. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు రూ.2 లక్షల కోట్ల మార్క్‌ను దాటాయి. గతేడాది ఏప్రిల్‌తో పోల్చితే గడిచిన నెలల్లో ప్రభుత్వాలకు జిఎస్‌టి రాబడి రూ.2.10 లక్షల కోట్లకు చేరింది. దేశీయ లావాదేవీలు, దిగుమతుల్లో బలమైన వృద్ధి, జిఎస్‌టి వసూళ్లు పెరగడానికి కారణమని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2017 జూలైలో జిఎస్‌టి అమలులోకి వచ్చాక నెలవారీ వసూళ్లకు సంబంధించి ఇదే అత్యధిక మొత్తం కావడం గమనార్హం. ఇప్పటి వరకు గతేడాది ఏప్రిల్‌లో రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు రికార్డ్‌గా ఉంది. అదే విధంగా 2024 మార్చిలో రూ.1.78 లక్షల కోట్లు, జనవరిలో రూ.1.74 లక్షల కోట్లు, 2023 అక్టోబరులో రూ.1.72 లక్షల కోట్లు చొప్పున జిఎస్‌టి అధిక వసూళ్లు జరిగాయి. ఏప్రిల్ 2024లో రీఫండ్‌ల తర్వాత రూ.1.92 లక్షల కోట్ల నికర జిఎస్‌టి వసూళ్లు నమోదయ్యాయి. మొత్తం పన్నుల్లో సెంట్రల్ జిఎస్‌టి వసూళ్లు రూ.43,846 కోట్లు, రాష్ట్రాల జిఎస్‌టి వసూళ్లు రూ.53,538 కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి రూ.99,623 కోట్లుగా ఉండగా.. ఇందులో దిగుమతి చేసుకున్న వస్తువులపై రూ.37,826 కోట్ల రాబడి ఉంది. అదే విధంగా రూ.13,260 కోట్లు సెస్ వసూలైంది. జిఎస్‌టితో దేశంలో సరుకుల ధరలు తగ్గుతాయని.. బిజెపి ప్రభుత్వం తొలుత పేర్కొంది. దీనికి భిన్నంగా ధరలు ఎగిసిపడి ప్రజల ఆదాయాలు హరించుకుపోతుంటే.. మరోవైపు మోడీ సర్కార్ ఖజానా పంట మాత్రం పండుతోంది.

## తగ్గిన యుపిఐ లావాదేవీలు

న్యూఢిల్లీ :

ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో డిజిటల్ నగదు చెల్లింపు (యుపిఐ) లావాదేవీలు 0.7 శాతం తగ్గి రూ.19.64 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం మార్చిలో విలువ పరంగా రూ.19.78 లక్షల కోట్ల లావాదేవీలు చోటు చేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా అంటూ ఊదరగొడుతున్న నేపథ్యంలో నిజంగా ఇది ప్రాధాన్యత గల అంశమే. సంఖ్యా పరంగా ఏప్రిల్‌లో 1330 కోట్లు, మార్చిలో 1344 కోట్ల చొప్పున లావాదేవీలు జరిగాయి. మరోవైపు గత ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎటిఎంల నుంచి నెలవారీ నగదు ఉపసంహరణల సగటు రూ.1.43 కోట్లుగా ఉందని ప్రముఖ క్యాష్ లాజిస్టిక్స్ కంపెనీ సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్ ఇటీవల తెలిపింది. 2022-23తో పోల్చితే 2023-24లో ఎటిఎంల్లో 5.51 శాతం నగదు ఉపసంహరణలు పెరిగాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# పడకేసిన మౌలిక వసతుల రంగాలు

## మార్చిలో 5.2 శాతానికి పతనం

## మైనస్‌లో రిఫైనరీ, ఎరువుల ఉత్పత్తి

న్యూఢిల్లీ :

దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. అత్యంత కీలకమైన ఎనిమిది మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి పడకేసింది. ప్రస్తుత ఏడాది మార్చిలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి పెరుగుదల 5.2 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఫిబ్రవరిలో ఇవి 7.1 శాతంగా వృద్ధిని నమోదు చేయగా.. వరుసగా ఐదో మాసంలోనూ కీలక రంగాలు నేల చూపులు చూడటం గమనార్హం.వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఎనిమిది కీలక రంగాల ఉత్పత్తి స్థూలంగా 7.5



శాతానికి పడిపోయింది. 2022-23లో 7.8 శాతం వృద్ధిని కనబర్చాయి. క్రితం ఆర్థిక సంవత్సరంలో ఉక్కు 12.3 శాతం వృద్ధితో ప్రగతిని కనబర్చింది. బొగ్గు (11.7 శాతం), సిమెంట్ (9.1 శాతం), విద్యుత్ (7శాతం) రంగాలు రాణించాయి. గడిచిన మార్చి మాసంలో బొగ్గు (8.7 శాతం), ముడి చమురు (2 శాతం), సహజ వాయువు (6.3 శాతం), ఉక్కు (5.5 శాతం) వంటి రంగాల్లో ఉత్పత్తి క్షీణించింది. రిఫైనరీ ఉత్పత్తులు ఏకంగా మైనస్ 0.3 శాతం, ఎరువులు మైనస్ 1.3 శాతం చొప్పున క్షీణించాయి. సిమెంట్ (10.6 శాతం), విద్యుత్ (8 శాతం) రంగాలు మాత్రమే ప్రగతిని కనబర్చాయి. ఈ ఎనిమిది రంగాలు మొత్తం దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటా కలిగి ఉన్నాయి.

## గుడుంబా అమ్మిన, తయారుచేసిన చట్టపరంగా చర్యలు తప్పవు ..పసర ఎస్సై కమలాకర్

గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి



గుడుంబా అమ్మిన, తయారుచేసిన చట్టపరంగా చర్యలు తప్పవని పసర ఎస్సై కమలాకర్ తెలిపారు. గురువారంఎస్సై కమలాకర్ తన సిబ్బంది తో కలిసి గుడుంబా స్థావరాలపై దాడులు చేయడం జరిగింది. నిందితులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో కలిసి పాపయ పల్లి గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు గ్రామం లో గుడుంబా తయారుచేస్తున్నారు అని సమాచారం రాగా వెంటనే ఆ గ్రామా నికి వెళ్లి తనిఖీ చేయగా నిందితులు ఇస్లావత్ సారమ్మ,భూక్య మాజీ,ధరమ్ సోత్ సమ్మక్కలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో సుస్థిర పాలన



కోదాడ అక్షిత ప్రతినిధి



భారతదేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు కోదాడ నియోజకవర్గం మోతే మండలంలో నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు మోడీ మతతత్వ విధానాలకు గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. భారతదేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీలో గెలిపించాలన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ అభ్యర్థి పద్మావతిని రికార్డు మెజార్టీతో గెలిపించారని కార్యకర్తలకు నాయకులకు రుణపడి ఉంటామన్నారు తాను ఎంపీగా పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతు వినిపించానన్నారు94 నుండి కోదాడ నియోజకవర్గం లో 30 ఏళ్ల పాటు మీ ఆదరాభిమానాలతో తాము కుటుంబ సభ్యులుగా కొనసాగుతు న్నామన్నారు మీ గుండెల్లో ప్రేమాభిమానాలతో జీవిస్తున్నామన్నారు తమది రాజకీయ సంబంధం కాదని ఈ నియోజకవర్గ ప్రజలతో కుటుంబ సంబంధం అన్నారు కోదాడ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు మే 13న జరిగే ఎన్నికల వరకు నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని అది పెద్ద మెజార్టీతో గెలిపించాలన్నారు రఘువీర్ రెడ్డి పార్లమెంటులో నీ గొంతును వినిపించి నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తారన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయమన్నారు కమ్యూనిస్టులతో ఎప్పటికీ తనకు స సంబంధాలు ఉంటాయన్నారు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మూత మండలం నుంచి అత్యధిక ఓట్లు వేసి నన్ను ఎంపీగా గెలిపిస్తే నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతుకనవుతానన్నారు కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన దొరుకుతుంది అన్నారు మాజీ మంత్రి జానారెడ్డి ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం మోతే మండలం నుండి భారీ మెజార్టీ రావాలన్నారు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు కమ్యూనిస్టు నాయకులు మోతే మండలం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు మంత్రి ఉత్తమ మాట్లాడుతున్నంత సేపు కార్యకర్తలు చప్పట్లతో సభా ప్రాంగణంలో మారుమోగించారు ఈ సమావేశంలో టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఉదయ్ కాంగ్రెస్ నాయకులు కీసర సంతోష్ రెడ్డి కౌన్సిలర్లు పలు మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గ్రామ శాఖల అధ్యక్షులు సీనియర్ పాల్గొన్నారు

## బీఆర్ఎస్, బీజేపీని ఏడు కండేల లోతులో పాతేద్దాం

### -కుట్రలు ఒకరివి, మత విద్వేషాలు మరొకరివి

ఖమ్మం/అక్షిత బ్యూరో :



లోక్ సభ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ బీజే పీలను ఏడు క%శీ%డేల లోతులో పాతిపెడదామనీ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మాయ మాటలు చెబుతూ బీ ఆర్ఎస్ పదేళ్లు కాలం వెళ్లదీసింది అని అన్నారు. అప్పుడు దోచుకొని అంతా దాచుకొని ఇప్పుడు తమ సర్కారు పై కేసీఆర్ విమర్శలు చేస్తున్నాడు అని న్నారు. ప్రాజెక్టుల పేరుతో ఖజానా అంతా తన ఇంట్లోకి పంపుకున్నాడు అని ఆరోపించారు.నాగార్జున సాగర్ నీటిని ప్రక్క రాష్ట్రానికి తరలించి రైతుల పంటలు ఎండేలా చేశాడని అన్నారు. బస్సు యాత్ర పేరిట కర్ర పట్టుకొని తిరుగుతూ కళ్లబొల్లి మాటలు చెబుతున్నాడు అని అన్నారు. మిషన్ భగీరథ పథకం లో భారీ అవినీతికి పాల్పడ్డాడు అని తెలిపారు. అప్పుడు యూనిట్ విద్యుత్ ను పక్క రాష్ట్రాల నుంచి రూ.20కు పైనే పెట్టీ కొని సొమ్ము దోచుకున్నారు అని తమ సర్కారు రూ.3.50 కే కొంటోంది అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఏ పల్లె లో కూడా మంచినీటి సమస్య రానియ్యమని మంత్రి పొంగులేటి అన్నారు.

**అందరి సమన్వయంతో పనిచేస్తా: రఘురాం రెడ్డి**

ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి తుమ్మల పొంగులేటి రాజ్య సభ సభ్యురాలి సమన్వయంతో అభివృద్ధికి పాటు పడతా అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయ%శీ% రఘురాం రెడ్డి అన్నారు. దొంగ మాటలు చెప్పే బీ ఆర్ఎస్, బీజేపీ లను నమ్మొద్దు అని కోరారు.ఈ సభలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి చావా శివరామకృష్ణ ఎంపీపీ మంగీలాల్ వైస్ ఎంపీపీ బుద్దా వంశీకృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సీపీఐ మండల పాల్గొన్నారు.

## వలిగొండ మండలం లింగరాజు పల్లి గ్రామంలో అంగరంగ శ్రీ సీతారామ కళ్యాణ వేడుకల

భువనగిరి అక్షిత ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహొత్సవాన్ని ఆలయ చైర్మన్ గంధమల్ల నరసింహ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో వందలాదిమంది భక్తుల సమక్షంలో వేద పండితులు లక్ష్మీనారాయణ శాస్త్రి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణాల నడుమ అంగరంగ వైభవంగా కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి స్వామివారికి అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బొడ్డుపల్లి ఉమా కృష్ణ, బొడిగె మైసయ్య, గౌడ సంఘం అధ్యక్షులు గంధమల్ల గోపాల్, బొడిగే నరసింహ, బొడిగె లింగస్వామి, గంధమల్ల బ్రహ్మయ్య, ఎర్ర మహేష్, కొత్తపల్లి దశరథ, బొడిగె రాజు, బాలగోని నరసింహ, ఎర్ర కుమార్, పులి కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేష్, మహేష్, గంధమల్ల బాలయ్య, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాడి తప్పిన ప్రజాపాలన ..బడుగుల లింగయ్య యాదవ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత వస్తున్నదని, ప్రజాపాలన గాడితప్పిందని మాజీ రాజ్యసభ సభ్యులు, నల్లగొండ పార్లమెంటు ఎన్నికల మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయకర్త బడుగుల లింగయ్య ఆరోపించారు. మిర్యాలగూడ బిఆర్ఎస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో లింగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని, 4 నెలలలోనే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి సాధ్యం కానీ హామీలను, ఆరు గ్యారెంటీలను ఇచ్చి ప్రజలను మభ్య పెట్టారని, సాగు నీరు, త్రాగు నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 4 నెలల పాలనలో ప్రజలు పగటి పూటే చుక్కలు చూస్తున్నారు అని, 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్ తప్ప చేసిందేమీ లేదని, కళ్యాణలక్ష్మి తులం బంగారం ఏమయ్యిందని, రైతుబంధు ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. అదేవిధంగా ఆసరా పెన్షన్ రూ.4,000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4,000 ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఇయ్యలేదు. డిసెంబర్ 9న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు, ఇప్పటి వరకు ఋణ మాఫీ ఊసే లేదన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే సీఎం రేవంత్ ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తే తాను రాజీనామా చేస్తానన్న విషయాన్ని గుర్తు చేశారు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏప్రిల్ 24న మిర్యాలగూడ నుంచి ప్రారంభించిన బస్ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. తెలంగాణలో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయం పట్టుకున్న కాంగ్రెస్, బీజేపీలు ఈసీకు పిర్యాదు చేసి కేసీఆర్ బస్సు యాత్రను అడ్డుకుంటున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి దుష్పదజాలం ఈసీకు ఎందుకు కనిపించట్లేదని ప్రశ్నించారు. ఈనెల 13న జరిగే పోలింగ్ లో బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కంచర్ల క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గం ఇంచార్జి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండేదని 4 నెలలోనే ప్రజలకు ప్రభుత్వం పై వ్యతిరేకత పెరిగిందన్నారు. ఒకవైపు నీళ్లు లేక కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కృష్ణా రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.సమావేశంలో జిల్లా డీసీఎంస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీనాయక్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిట్టిబాబునాయక్, మాజీ వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, కరీం, లక్ష్మీనారాయణ, పి. శ్రీనివాస్ యాదవ్, పిఎస్కే ప్రసాద్, బిక్షం గౌడ్, అసిమ్, మాజీ సర్పంచ్లు రవీందర్ నాయక్, సాయన్న, సచిన్, ప్రకాష్ నాయక్, రవి నాయక్, కనిగిరి శ్రీను, తిరందాసు విష్ణు, వినోద్, వేణుగోపాల్, ఏడుకొండల్, ఫయాజ్ పాల్గొన్నారు.

## పెద్ద నాలాలో పూడిక తీయాలి ..కమీషనర్ ను కోరిన కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్లు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :



రాంనగర్ నుండి తాళ్లగడ్డ వరకు పెద్దనాలాలో పేరుకుపోయిన సిల్ట్ తీయించుట గురించి కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు గురువారం మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ దృష్టికి తీసుకు వచ్చారు. గత మార్చి 20నఈ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. గత కమిషనర్ ఉన్నప్పుడు ఆరు నెలల నుంచి ఫిర్యాదు చేశామన్నారు . పెద్దనాలాలో సిల్ట్ పేరుకుపోవడం వలన చిన్న కాలువలు నీరు పోలేక మురికి డ్రైనేజీలు పొంగుతున్నాయని వారన్నారు. కామాటీతో కొద్ది సిల్ట్ సైడ్ నుంచి తొలగించి మురుగు నీరు పోయే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేపు జూన్ లో వర్షాలు పడితే సిల్ట్ తీయించడం చాలా కష్టమని కమిషనర్ త్వరగా స్పందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, నాయకులు ఎంఈ. ఆరిఫ్, అబ్దుల్లాలున్నారు.

## బిజెపి కి ఓటేసి మూడోసారి మోడీ నిగెలిపించాలి..బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

వేములపల్లి అక్షితప్రతినిధి:



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి కి ఓటేసి మూడోసారి మోడీ నిగెలిపించాలని బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం రాత్రి వేములపల్లి మండల కేంద్రంలోనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లడుతూ ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటేసి మరోసారి మోడీకిప్రధానమంత్రి గా అవకాశం ఇస్తే ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలుచేపట్టడం జరిగిందని, ప్రధానమంత్రి విశ్వకర్మయోజన,ముద్ర బ్యాంకు రుణాలు తో బడుగు బలహీన వర్గాలప్రజలనుమోడీ ప్రభుత్వంఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి సాధినేని శ్రీనివాసరావు,మండలపార్టీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు కర్ర దామోదర్ రెడ్డి, రవి, సత్యనారాయణ సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి

### మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి

వేములపల్లి, అక్షితప్రతినిధి:

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నియంతృత్వ పాలన సాగిస్తున్న బిజెపి అవినీతిమయంలో కూరుకుపోయిన బిఆర్ఎస్ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ సీఎల్పీ నేత కందూరు జానారెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి కందూరు రఘువీర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపిమతం మాటున కులాల మధ్య చిచ్చు పెడుతూ పాలన సాగిస్తుందని నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి కేవలం 30 లక్షల ఉద్యోగాలు మాత్రమే కల్పించి భారత యువతను మోసం చేసిందన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి మరికొంత పెంచే యోచనలో ఉంటే బిజెపి మాత్రం ముస్లింల రిజర్వేషన్ల రద్దుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎన్నికల హామీ మేరకు ఐదు న్యాయపత్రాల ద్వారా 25 హామీలను నెరవేర్చడంతో పాటు ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందన్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిమయంలో కూరుకుపోయిందని కోటానుకోట్లు అప్పులో తెలంగాణను నిట్ట నిలువునా ముంచిందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే అనేక బహులార్థక ప్రాజెక్టు ఆయన శ్రీశైలం నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టులను కట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే హరిత విప్లవం తో ఆహార ధాన్యాలు గణనీయంగా ఉత్పత్తి సాధించి విలువలు చేసుకుంటే బిజెపి పాలనలో సివిల్ సప్లై ద్వారా పంపిణీ చేస్తూ తామే అభివృద్ధిలో ముందున్నామని చెప్పుకుంటుందన్నారు సిబిఐ ఈడి వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రతిపక్షాలపై దాడులు చేస్తుందన్నారు

**తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి**



9 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనపై అలుపెరుగని పోరాటం చేస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి, నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కందూరు రఘువీరారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ లు అన్నారు.పిసిసి మెంబర్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్,పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్, ముండ్లగిరి కాంతయ్య ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, నాయకులు రేగట్టే రవీందర్ రెడ్డి, కందిమల్ల లక్ష్మారెడ్డి, ఏలే నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ బస్సుయాత్రతో కాంగ్రెస్,బిజెపిల్లో దడ

### మీడియా సమావేశంలో కెటిఆర్

హైదరాబాద్,



బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే మోడీ,రేవంత్ ఒక్కటై ఇసితో నిషేధం విధించారని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. బడా భాయ్.. చోటా భాయ్ కనుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి.

# పదవ తరగతి ఫలితాలు ఆందోళన కల్గిస్తున్నాయి...బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**




తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, 25 వ స్థానానికి పరిమితం కావడం చాలా ఆందోళన కలిగించే అంశమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట 06 వ స్థానంలో, నల్లగొండ 09 వ స్థానంలో ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా 25 వ స్థానంలో ఉండడం తల్లిదండ్రులను, బాలల హక్కుల సంఘం నాయకులను బాధించే అంశమని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మొత్తం 9,108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 8,237 మంది విజయం సాధించారని, 871మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం 39 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత రావడం చాలా విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుటకు, మార్కుల శాతం ను పెంచుటలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. తుర్కపల్లి మండలం గందమల్ల ప్రభుత్వ పాఠశాలలో 14 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలని ప్రభుత్వం గత సంవత్సరం జులై నెలలో పోచంపల్లి మండలం లోని పోచంపల్లి,జూలూరు, ఇంద్రియాల, వంక మామిడి హైస్కూల్లల్లో సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి 8,9,10 తరగతుల విద్యార్థులకు 75 ఇంచుల ఎల్ ఈ డి స్క్రీన్ పై డిజిటల్ విద్యను అందించారు. ఐనా ఆ మండలంలో మొత్తం 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించక పోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విద్యను సక్రమంగా అందించని కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యలో వెనుకబడి పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# శామీర్ పేటలో ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం...బనుక శివరాజ్ యాదవ్



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు వివిధ పద్ధతుల్లో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. గురువారం జనగామ మండలంలోని శామీర్ పేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు జనగామ కాంగ్రెస్ యువజన నాయకులు బనుక శివరాజ్ యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు సర్వర్ల నరసింహారావు యాదవ్ కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఓట్ల అభ్యర్థించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గూర్చి, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి కూలీలకు వివరించారు.

# 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది.. సునీత మహేందర్ రెడ్డి

**అక్షితన్యూస్ ఘట్కేసర్ గురువారం 2**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో, అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ గురువారం మీటింగ్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఘట్కేసర్ మున్సిపల్ టి శివారెడ్డి కూడా హనుమాన్ టెంపుల్ నుండి ఘట్కేసర్ అంబేద్కర్ చౌరస్తా వరకు, భారీ ర్యాలీ నిర్వహించారు మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ మల్కాజ్గిరి జనరల్ సీట్లో లక్ష మెజార్టీతో గెలిచిన ఘనత నాకే దక్కిందని, అలాగే నన్ను గెలిపించినట్టే మంచి మనసున్న మనిషి మన సునీతమ్మ ను కూడా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆయన అన్నారు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు గ్యారంటీలతో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు, దేశవ్యాప్తంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని. మల్కాజ్గిరి లో ఎన్ని కుట్రలు చేసినా, ఈసారి తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు సుధీర్ రెడ్డి, టిపిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాపోలు రాములు, సింగిరెడ్డి రామిరెడ్డి, భాను ప్రకాష్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాల్ కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్ మల్లేష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ జావీద్, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎర్ర మాధవి రాజు, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, యాదవ్, జాఫర్ హుస్సేన్, రహిమాన్, ఖయ్యూం మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దుండిగల్ పురపాలక లో పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న షెడ్లు అక్రమ నిర్మాణాలు..

**కాసులకు కక్కుర్తి పడినట్లు అక్రమనిర్మాణాల పై చర్యలు ఉండవా..?**

**ఫిర్యాదులు వార్తా కథనాలతో పై పైన కూల్చివేతలు..**

**అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు వెల్లిన అధికారులు వెనుదిరుగుటమేమిటి..**

**ప్రజాప్రతినిధులు సిఫారసులకే ప్రాధాన్యమా అంటూ విమర్శలు..**







**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది లో పుట్టగొడుగుల్లాగా వెలుస్తున్న షెడ్లు అక్రమ నిర్మాణాలు పై చర్యలు ఉండవా.?అధికారులు అక్రమనిర్మాణాలు కూల్చివేస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది,ఫిర్యాదులు,వార్తా కథనాలతో కదులుతున్న పురపాలక టౌన్ ప్లానింగ్ యంత్రాంగం అంటి ముట్టనట్లుగా కూల్చివేతల చేపడుతూ వేణుదిరుగుతున్న తీరు డి. పోచంపల్లి సారిగూడెం ఆర్ కె ఎంటర్ప్రైజెస్ వెనకాల రెండు భారీ షెడ్లు నిర్మించగా మున్సిపల్ టిపిఓ సంజున ఆధ్వర్యంలో కూల్చివేతలకు వెల్లిన అధికారులు ఒక షెడ్లు పూర్తిగా తొలగించి మరో షెడ్డును నేతల సిఫారస్సుతో పాక్షికంగా తొలగించి వెనుతిరిగిన తీరు పలు అనుమానాలకు తావిస్తుంది, వినికిడి మల్లంపేట లో 2018 లో గ్రామ పంచాయితీ అనుమతులతో నిర్మాణాలు చేపట్టగా అక్రమనిర్మాణం అంటూ అప్పట్లో అధికారులు అక్రనిర్మాణంపై చర్యలు తీసుకున్నారు,6 సంవచ్చరాల తరువాత సెల్లార్ ప్లస్ 2 పైన భారీ షెడ్లు యథేచ్ఛగా. రెండు షెట్టర్లను మాత్రమే తొలగించి వదిలేయడం దేనికి సంకేతం నాడు అక్రమం అయ్యింది నేడు సక్రమం ఎలా అయ్యిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి పురపాలక కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ,రావు టీపీఓ సంజున కనుసన్నల్లోనే అక్రమనిర్మాణాలు జరుగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.బౌరంపేట లోని బొడ్రాయి దగ్గర భారీ అక్రమనిర్మాణం జరుగుతున్న కేవలం బెస్మేట్ నిర్మాణం తొలగించి స్థానిక నాయకుల సిఫారస్సుతో వెనుదిరిగినట్లు సమాచారం,అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో మున్సిపల్ అధికారులు ద్వంద్వ నీతి ప్రదర్శిస్తున్న తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.కొన్ని నిర్మాణాలను. పూర్తిగా, మరికొన్నింటిని పాక్షికంగా తొలగిస్తూ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారంటూ మున్సిపల్ అధికారుల తీరుపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు,సారిగూడెం ఆర్ కె ఎంటర్ప్రైజెస్ వెనకాల రెండు నిర్మాణాలు చేపట్టగా ఒకటి పూర్తిగా తొలగి ంచిన అధికారులు మరోకటి స్థానిక కౌన్సిలర్ సిఫారస్సుతో వెనుదిరిగినట్లు విమర్శలు వినిపుస్తున్నాయి,కాసులకు కక్కుర్తి పడుతున్న మున్సిపల్ అధికారులు అరకొర కూల్చివేతల చేపడుతూ అందినకాడికి దోచుకుంటున్నారంటూ.విమర్శలు వెల్లువెత్తుతున్నాయి,ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలుస్తే తప్పా అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి మున్సిపల్ ఆదాయానికి గండిపడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు..

# ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.ఎస్ఎస్ సి- 2024 వార్షిక ఫలితాలలో 10 కి 10 జీపీఏ సాధించిన 16 మంది ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులను గురువారం నూతన కలెక్టరేట్ లో విద్యాశాఖచే నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థులను అభినందించి శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి వారు ఎంచుకున్న లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎలా సంసిద్ధమయ్యారు వారి కుటుంబ నేపథ్యం వారి భవిష్యత్ ప్రణాళికలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆ లక్ష్యసాధనకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దీనికోసం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ తరఫున తగిన మార్గదర్శనం చేయాలని ఆయన తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ సోమశేఖర శర్మ సిఎంఓ రాజశేఖర్ డిసిఈబి కార్యదర్శి నారాయణ ఆర్ సి ఓ లు ప్రత్యూష అంజలి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలకు నామినేషన్లు షురూ



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ -ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఉప ఎన్నికలలో భాగంగా మొదటి రోజైన గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు ఒక సెట్ నామినేషన్ ను దాఖలు చేయగా ,ప్రజావాణి పార్టీ తరఫున పాటి శ్రీకాంత్ రెడ్డి ఒక సెట్, తెలంగాణ సకల జనుల పార్టీ నుండి నందిపాటి జానయ్య ఒక్కో సెట్ నామినేషన్లను దాఖలు చేశారు .ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఉదయం నోటిఫికేషన్ జారీ చేశారు . అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది . గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి ఎన్నికలలో మొదటి రోజు మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటితో గెలిపించాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



వచ్చే వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు తో పట్టభద్రులు గెలిపించాలని జనగాం జిల్లా సీనియర్ తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. గురువారం తీన్మార్ మల్లన్న ను అయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలవగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగాం జిల్లా అంటే నాకు ఎనలేని ప్రేమ అని ఎమ్మెల్సీ గా గెలవగానే జిల్లా లోని ప్రతి పట్టభద్రునికి అన్ని విధాలా అండగా ఉంటానని అయన అన్నారని శ్రీనివాస్ తెలిపారు.. గతం లో ప్రజా సమస్యల పై పోరాటం లో భాగంగా ఎన్నో కేసులను ఎదుర్కొని ఈరోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ముందుకు వస్తున్న తరుణం లో భారీ మెజారిటీ తో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని తుప్పతి శ్రీనివాస్ అన్నారు.. కార్యక్రమం లో నాయకులు మచ్చ సందీప్ , గుండె శ్రీశైలం , ఓరుగంటి ప్రసాద్ రెడ్డి ,రాకేష్ రెడ్డి , రాజు తదితరులు పాల్గొన్నారు ..

## పేదల సమస్యల పరిష్కారానికై పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండీ జాహంగిర్ ను గెలిపించండి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రజా సమస్యల కోసం, నిస్వార్థంగా, నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండీ జాహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై, ప్రజలందరు ఓటు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ప్రజలను కోరారు. జనగామ పట్టణం లోని నాగుల కుంట శివాలయం వీధి లొ ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి బిఆర్ఎస్ నాయకులు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం తమ్ముడపెల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి బిఆర్ఎస్ నాయకులు బిజెపి బూత్ అధ్యక్షుడు గోలకొండ నాగరాజు సుమారు 20 మంది గురువారం రోజున జనగామ డిసిసి అధ్యక్షుడు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు శ్రీ నూకల బాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు ఎండి ఇస్మాయిల్ మరియు యూత్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు దొమ్మల చందు అబ్బ సాని లక్ష్మణ్ మూల భరత్ పత్తి ప్రభాకర్ సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com






# హరిహరవీర మల్లు టీజర్ విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ , క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' ఈ సినిమాకు సంబంధించి ఇటీవల మేకర్స్ ఓ అప్‌డేట్ ఇచ్చిన విషయం తెలిసిందే. త్వరలో టీజర్ విడుదల అని తెలిపిన మేకర్స్.. తాజాగా టీజర్ ఎప్పుడు విడుదల కాబోతుందో తెలియజేశారు. మీ ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ టీజర్‌కు సంబంధించి తాజాగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. టీజర్‌ని గురువారం అంటే 2వ తేదీ ఉదయం 9 గంటలకు విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలుపుతూ.. ఓ పోస్టర్ వదిలారు. ఈ పోస్టర్‌లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'వీరమల్లు' గెటప్ షెడ్ కనిపిస్తోంది. చేతిలో పవర్ ఫుల్ కత్తితో యుద్ధానికి సిద్ధమైన సైనికుడిలా పవన్ కళ్యాణ్ కనిపిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగిపోయినట్లుగా ఇటీవల వార్తలు వైరల్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ పొలిటికల్‌గా బిజీ కావడంతో.. ఇక ఈ సినిమా సెట్స్‌కి వెళ్లడమే కష్టమే అనేలా వచ్చిన వార్తలకు నిర్మాత ఏఎం రత్నం.. ఎప్పటికప్పుడు క్లారిటీ ఇస్తూ వస్తున్నారు. ఇప్పుడు టీజర్ వదిలి.. అలాంటి వార్తలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేయబోతున్నారు. ఎన్నికల అనంతరం పవన్ కళ్యాణ్ ఈ సినిమా బ్యాలెన్స్ షూట్‌లో పాల్గొనున్నారని తెలుస్తోంది. టీజర్ గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. పవన్ కళ్యాణ్ కెరీర్‌లో తొలిసారి పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరిహరవీరమల్లు రెండు పార్టులుగా రాబోతుందని ఇన్‌సైడ్ టాక్.




# బాక్ పేరుతో తెలుగులో ఆరణ్మనై-4 విడుదల

కోలీవుడ్ సీనియర్ దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం 'అరణ్మనై-4' . ఈ నెల 3న తమిళ, తెలుగు భాషల్లో విడుదల చేస్తున్నారు. తెలుగులో 'బాక్' అనే పేరు పెట్టారు. సుందర్ సి, తమన్నా, రాశీఖన్నా, రామచంద్రరాజు, కోవై సరళ, యోగిబాబు, వీటీవీ గణెశిష్ తదితరులు నటించారు. ఈ చిత్రం ప్రమోషన్ కార్యక్రమాల్లో హీరోయిన్ తమన్నా.. రాశీ ఖన్నా విరివిగా పాల్గొంటున్నారు. తాజాగా ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా రాశీ ఖన్నా మీడియాతో ముచ్చటిస్తూ.. ఈ కథ వినకుండానే ఈ సినిమాలో చేసినట్లుగా చెప్పుకొచ్చారు. ఆమె మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం దర్శకుడు సుందర్ నన్ను సంప్రదించి కథ వినిపించేందుకు సిద్ధమయ్యారు. కానీ నేను మాత్రం కథ వినకుండానే ఈ సినిమాలో నటించేందుకు అంగీకరించాను. నాకు ఆయనపై అంత నమ్మకం. ఆ నమ్మకంతోనే కథ వినకుండానే డేట్స్ ఇచ్చేశాను. నాకు హర్రర్ చిత్రాలంటే అమితమైన ఇష్టం. అలాంటి సినిమాల్లో షూటింగ్ పూర్తయిన తర్వాత చాలా ఎక్కువగా ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్ పనులుంటాయి. ఇందులో తమన్నా చాలా అందంగా కనిపిస్తుంది, ఆమెతో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చింది. కామెడీ సన్నివేశాల్లో నటించే సమయంలో కష్టపడ్డాను. అయినప్పటికీ సీనియర్ నటి కోవై సరళతో కలిసి హాస్య సన్నివేశాల్లో నటించడం సంతోషంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ సిరీస్‌లో వచ్చిన అన్ని సినిమాలు మంచి విజయం సాధించాయి. ఇందులో హర్రర్, కామెడీ అన్నీ కూడా ఇంకాస్త ఎక్కువగానే ఉంటాయి. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా కూడా ప్రేక్షకులని మెప్పిస్తుందని ఆశిస్తున్నాను. ఇందులో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయి. కచ్చితంగా ప్రేక్షకులకు ఈ సినిమా నచ్చుతుంది' అని అన్నారు.




# ఎన్టీఆర్‌ను కలిసిన అనుపమ్ ఖేర్

## సోషల్ మీడియాలో ఫోటో షేర్

'వార్2' షూటింగ్‌తో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. దీని చిత్రీకరణ కోసం ఆయన ముంబయిలో బస చేసిన ఎన్టీఆర్ ఇటీవల అక్కడి స్టార్స్ పార్టీలోనూ ఈ హీరో సందడి చేశారు. తాజాగా సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ ఆయనను కలిశారు. తారక్‌తో దిగిన ఫొటోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన అభిమాన నటుడైన జూనియర్ ఎన్టీఆర్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన పనిచేసే విధానం తనకెంతో ఇష్టమని ప్రశంసించారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ పోస్ట్‌పై తారక్ స్పందించారు. 'నన్నెప్పుడూ మెచ్చుకునే మీ పనితీరు కూడా మాటలకందనిది. భవిష్యత్తు తరాలకు మీరు స్ఫూర్తినిస్తూనే ఉండాలని కోరుకుంటున్నా' అని రాసుకొచ్చారు. ఈ ఫొటోను షేర్ చేస్తోన్న అభిమానులు.. 'ప్రశాంత్ నీల్-ఎన్టీఆర్ కాంబోలో రానున్న చిత్రంలో అనుపమ్‌ఖేర్ నటిస్తున్నారా?' అని కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరేమో 'వార్2'లో ఆయన ఉన్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం తారక్ 'దేవర'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం పాటలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. సముద్రతీరం నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా ఇది. ఈ చిత్రంతో జాన్వీ తెలుగు తెరకు పరిచయమ వుతుండగా, సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ చిత్రం మొదటి పార్ట్‌ను అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు బాలీవుడ్‌లో హృతిక్ రోషన్ హీరోగా రూపొందుతోన్న 'వార్2'లోనూ ఎన్టీఆర్ నటిస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో బాలీవుడ్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్.





# ట్రెండింగ్ అవుతున్న పుష్ప సింగిల్ ప్రోమో లుక్

టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌అభిమానులతోపాటు మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్ . ఈ మూవీ నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇస్తూ ఫస్ట్ సింగిల్ ప్రోమో పుష్ప ను లాంచ్ చేయగా.. నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫుల్ సాంగ్ లాంఛ్ కంటే ముందు ఏదో ఒక లుక్ విడుదల చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు మేకర్స్. ఇండియా మాస్ సెన్సేషన్ పుష్పరాజ్ ఇక్కడ.. బ్లాక్ బస్టర్ సాంగ్‌తో స్వాగతం పలుకుదాం.. అంటూ సుమోలో నుంచి స్టైలిష్‌గా దిగుతున్న లుక్ పుష్ప పుష్ప సాంగ్ ఏ రేంజ్‌లో ఉండబోతుందో చెప్పకనే చెబుతోంది. ఇవాళ సాయంత్రం 5:04 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీతోపాటు బెంగాళీ భాషల్లో విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ లాంచ్ చేసిన తాజా స్టిల్ ట్రెండింగ్ అవుతోంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సీక్వెల్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తు?న్నాడు. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది.

# కైకేయిగా లారాదత్తా అంటూ ప్రచారం

## రామాయణంలో అవకాశం వస్తే తప్పక నటిస్తానని వెల్లడి







బాలీవుడ్ సినీ ప్రముఖులు ఎంతో ప్రతిష్మాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ చిత్రంలోని నటీనటుల ఎంపికపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాకపోయినా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా తాను కైకేయి పాత్రలో నటించనున్నట్లు వస్తోన్న వార్తలపై బాలీవుడ్ నటి లారా దత్తా స్పందించారు. 'రామాయణ'పై వస్తోన్న చాలా రూమర్స్ నేనూ వింటున్నాను. వాటి గురించి పట్టించుకోవట్లేదు. కానీ, వాటిని వినడం నాకు ఆనందాన్నిస్తుంది. ఎందుకంటే అంత గొప్ప సినిమాలో నటించాలని అందరూ కోరుకుంటారు. అవకాశమిస్తే అందులోని చాలా పాత్రలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. శూర్పణఖ, మండోదరి, కైకేయి.. వీటిల్లో ఏ పాత్ర ఇచ్చిన నేను పోషిస్తాను' అని చెప్పారు. ఇక ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు జోరుగా ప్రచారమవుతోంది. ఇప్పటికే దీని చిత్రీకరణ ప్రారంభమైందని కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. వాటిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. భారీ బడ్జెట్‌తో సిద్ధం కానున్న ఈ చిత్రానికి 'కేజీఎఫ్' హీరో యశ్ సహ నిర్మాతగానూ వ్యవహరించనున్నారు. సినిమాకు ఎంతో ముఖ్యమైన సంగీతం కోసం మూవీ యూనిట్ ఆస్కార్ విజేతలను సెలక్ట్ చేసుకున్నట్లు సమాచారం. ఏఆర్ రెహమాన్‌తో పాటు హాలీవుడ్ ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మెర్ దీనికి ట్యూన్స్ అందించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. మొదటి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.



# బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు అడిగే అర్హత ఉందా?





## -ప్రజల కోసం జీవితం త్యాగం చేసిన చరిత్ర నాది

## -సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్

**చేర్యాల,మే 2 అక్షిత ప్రతినిధి:**

పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అవకాశ వాదం మతోన్మాదం శక్తులను ఓడించాలని ప్రజా సమస్యల కోసం పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని, సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ చేర్యాల పట్టణంలో గాంధీ సెంటర్ నుండి భారీ రోడ్ షో అనంతరం అంగడి బజార్ లోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ దేశంలో బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ పేదలపై భారాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ గ్యాస్ అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై మోయలేని భారాల మోపారని ఆరోపించారు. దళితులు,గిరిజనులు, మైనార్టీలు పేదలపై దాడులు సాగిస్తూ మాతోన్మాద విధానాలను అనుసరిస్తున్న బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని, అలాగే రెండుసార్లు ఎంపీగా గెలిచి ఏమాత్రం అభివృద్ధి చేయని కాంగ్రెస్ ను కూడా ఓడించాలని, మాయమాటలతోకాలం ప్రజలను మభ్యపెట్టిన బీ ఆర్ఎస్ ల ను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కనీస అవగాహన లేని, ధనవంతులైన బిజెపి, కాంగ్రెస్ ,బీఆర్ఎస్ అభ్యర్థులు ఈ ఎన్నికల్లో ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నిస్తూ ? సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు సవాల్ విసిరారు. 35 సంవత్సరాలుగా ప్రజల కోసం జీవితం త్యాగం చేసిన చరిత్ర నాదని, మిగతా పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులు డబ్బు మద్యం ఆశ చూపి ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అన్నారు. నేను ప్రజల కోసం పోరాడుతున్న మీ జాంగిర్ నని కనుక మీరు దీవించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు పార్లమెంటుకు పంపాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అంది బీరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బర్ల భాస్కర్, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ఎస్ డి ఇబ్రహీం, ఎండి షఫీ, రాళ్ల బండి భాస్కర్, బోయిని మల్లేశం, ఆముదాల రంజిత్ రెడ్డి,నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, స్వర్గం శ్రీకాంత్, నారాయణ, బాల నరసయ్య, శారద, నవీన, శిరీష, ప్రశాంత్, లతోపాటు భారీగా సిపిఎం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసు బలగాల ఫ్లాగ్ మార్చ్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి గ్రామాలలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండడానికి గురువారం రోజు వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఏసిపి అంబటి నరసయ్య ఆధ్వర్యంలో రాయపర్తి మండల కేంద్రంలోని పుర వీధులలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో రాయపర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వడ్డే సందీప్ వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ జఫర్గఢ్ సబ్ ఇన్స్పెక్టర్ రవి రాయపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం)ల ఎఫ్ ఎల్ సీ పరిశీలన....

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం నాడు, జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్లో ఈసీఐఎల్ నుంచి అదనంగా స్వీకరించిన (2200) బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్ సి) ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఎల్ సీకి సంబంధించిన వివరాలను ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులను అడిగి తెలుసుకున్నారు. ఈ మొదటి దశ తనిఖీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ కార్డుదారులకు పని కల్పించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రతి ఆవాసంలో 150 మంది జాబ్ కార్డుదారులకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పించాలని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి నాగిరెడ్డి కోరారు. గురువారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో జరిగిన ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన దినసరి వేతనం రూ.300లు గరిష్ఠంగా రూ.250లు కనీస వేతనం సంవత్సరానికి రూ.30,000లు వచ్చేలా ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేయించాలని కోరారు. కాల్వల, చెరువుల పూడికలు తీసే పనులు చేయించాలని కోరారు. ప్రతి నెలాఖరులో గ్రామసభ నిర్వహించి పనులపై చర్చించాలన్నారు. రూ200ల లోపు పనులు జరిగితే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ లను పనుల నుండి డిఆర్డీఓ తొలగిస్తారని, ఎపిఓ, పిఓలను కమీషనర్ తొలగిస్తారని అన్నారు. పని చేసే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఉదయం 6 గంటలకే పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా హరితహారం కింద వేసిన నర్సరీలలో 5,500 మొక్కలు ఉండాలని, ఎండిపోకుండా చూడాలని తరచు మొక్కలకు నీరందించాలని కోరారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో విత్తనాలు వేసి మొక్కలు పెంచాలని కోరారు. సమావేశంలో మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల ఎంపిడిఓలు ఎం.శేషగిరిశర్మ, పి. కరుణాకర్ రావు, ఎంపీఓ పద్మ, ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, ఈసీ రేణుకలున్నారు.

## ఎంపి ఎన్నికల్లో టిడిపి ఖమ్మం నగర కమిటి ఏ పార్టీకి మద్దతు ప్రకటించలేదు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పార్లమెంట్ ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీ ఖమ్మం నగర కమిటీ ఇంతవరకు ఏ పార్టీకి మద్దతు ప్రకటించలేదని ఖమ్మం నగర టిడిపి అధ్యక్షులు వడ్డెం విజయ్ అన్నారు. నిన్న మీడియాతో మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని 60 డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు సమావేశమై ఈ పార్లమెంట్ ఎలక్షన్ లో ఏ పార్టీకి మద్దతు తెలపాలో రెండు రోజుల్లో ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఖమ్మం నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అందరం పార్టీ శ్రేయస్సు కోసం ఏ పార్టీకి మద్దతిస్తే మన పార్టీ భవిష్యత్తు తో పాటు మన కార్యకర్తలకు మన నాయకులకు భవిష్యత్తు ఉండే విధంగా ముందుకు వెళ్దామని వడ్డెం విజయ్ తెలిపారు.

## ఎన్నికలు సజావుగా చేపట్టాలి





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికలు-2024ను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా రెవిన్యూ ఆధికారి రాజ్యలక్ష్మి కోరారు. బుధవారం మిర్యాలగూడ పట్టణం కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖాధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమర్ధవంతంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి అన్నారు. శిక్షణను ప్రతి ఒక్క అధికారి మనసు పెట్టి గుర్తుంచుకోవాలని ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు అన్నారు. ఈ నెల 3న నిర్వహించనున్న ఓటర్ ఫెసిలిటీయేషన్ సెంటర్ ను వారు పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్లు



ఎన్.హరిబాబు, శ్రీనివాసశర్మ, సురేష్, డిఎఓ లక్ష్మి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎస్ఎ జానిషరీఫ్, ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, ట్రైనర్ గుడిపాటి కోటయ్యలు పాల్గొన్నారు.

## స్వంత పార్టీని, ఎమ్మెల్యేలను బ్లాక్ మెయిల్ చేస్తున్న రాజగోపాల్ రెడ్డి ..బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ఇటు సొంత పార్టీ ఎమ్మెల్యేలను అటు ముఖ్యమంత్రిని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం స్థానిక వివేరా హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరు చామల కిరణ్ కుమార్ రెడ్డి ? కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి యా అనే అనుమానం వ్యక్తం చేశారు. అసలు అభ్యర్థి ఒకరు, బినామీ అభ్యర్థిగా మరొకరు చలామణి అవుతున్నారని ఆరోపించారు. బి.ఆర్.ఎస్ పార్టీ గల్లీలో లేదు ఢిల్లీలో లేదని ప్రధాన పోటీ కాంగ్రెస్ బిజెపిల మధ్యనే ఉంటుందన్నారు. ప్లీజ్ ఓట్లు వేయండి నాకు హోంమంత్రి పదవి వస్తుంది అని ఓట్లను అడగటం వింత ప్రపంచం లో ఎక్కడ చూడలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి అని కాంగ్రెస్ వాళ్ళ చరిత్ర ఎటువంటిదో పరిశీలిస్తే అర్థమవుతుందని బ్లాక్మెయిలింగ్ అబద్ధాలు ప్రధానమయ్యాయని విమర్శించారు. ఒకప్పుడు రేవంత్ రెడ్డిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు వీరుడు శూరుడు అంటూ పొగడ్తలతో ముంచెత్తడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిజెపి పార్టీలో చేరి ఉపఎన్నిక లో 18 వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు తీసుకుని 10 శాతానికి ఇతరులకు అమ్మేసి బయటికి వచ్చాడని తాను బతికున్నంత కాలం కాషాయాన్ని వదలను ఎప్పటికీ పార్టీలోనే పనిచేస్తానని చెప్పిన రాజగోపాల్ రెడ్డి తీరు ప్రతి ఎన్నికలో కోట్లకు కోట్లు పడగలెత్తుతూ ప్రజలకు లక్షలు పంచుతూ అధికారం చేజిక్కించుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీ ల అమలు ఆరు మోసాలకు అని కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడానికి వెనకంజ వేస్తున్నారని ఇచ్చిన హామీలు పై ప్రజలు తిరగబడతారని భయం ఉందన్నారు. బిజెపిపై దుష్ప్రచారం ఫేక్ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎంపీగా తొమ్మిది వేల కోట్ల రూపాయలతో రోడ్లు, ఆసుపత్రులు, పాలిటెక్నిక్ కాలేజీలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చారని నన్ను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నేను సామాన్య వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చిన వాడిని గెలిపించి ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఓటుకు నోటు దొంగకు ప్రధానమంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు. బీసీ ప్రధానిగా ఉంటే జీర్ణిచ్చుకో లేక పోతున్నారన్నారు. కేంద్రానికి 2000 కోట్లు ఇస్తానని ఒప్పందంతో ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్నాడని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాయకులు శ్రీహరి, దయానంద్, మొగులయ్య, చందా మహేందర్ గుప్తా పాల్గొన్నారు.



## కట్కూరులో హోరెత్తిన బిజెపి ఇంటింటి ప్రచారం....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అత్యధిక బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఓబిసి మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ మరియు ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రామయ్య మరియు బూత్ 107,108 బుల్లి ఐలయ్య వడ్డరి నరసయ్య ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ప్రతినిత్యం పనిచేసే ఏకైక నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అన్నారు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందని నేడు ప్రచారానికి వెళితే ప్రజలే స్వచ్ఛందంగా ఈసారి మా ఓటు నరేంద్ర మోడీకి అంటూ ముందుకు రావడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో గుజ్జుల బాలకృష్ణ బల్ల దామోదర్ మహిళా కార్యకర్త రూప గారు అలాగే అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అక్రమ కేసులు పెట్టించే చరిత్ర మాజీ ఎమ్మెల్యే నరేందర్ దే.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీ లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ గుండెటీ నరేందర్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండేటి నరేందర్ మాట్లాడుతూమాజీ ఎమ్మెల్యే నరేందర్ కు పడని వ్యక్తుల పై కేసులు పెట్టించడంలో ఆయనకు ఆయనే సాటి అని ఉద్యమకారుడైన గడ్డం యుగంధర్ పై అక్రమ కేసులు పెట్టించిన ఘనత నరేందర్ వ్యాపారవేత్తలను, భూములను కబ్జా చేసి కేసులు పెట్టించింది ఘనత ఆయన కే చెందుతుందనీ. మాజీ కార్పొరేటర్ కత్తెరశాల వేణు పై తన ఇంటికి సమీపంలో ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు పెట్టించిన వ్యక్తి అనిమాజీ కార్పొరేటర్ దామోదర్ బంధువులతో కేసులు పెట్టించి టాస్క్ ఫోర్స్ వాళ్లతో బట్టలు విప్పించి కొట్టించిన ఘనత నీకే చెందుతుందనీమాజీ ఎమ్మెల్యే నరేందర్ కు పడకపోయినా కేసులు పెట్టించడం అలవాటుగా చేసుకున్నాడని కొండ మురళి దంపతులను అనే నైతిక హక్కు తనకు లేదనీ వ్యక్తులను డబ్బులిచ్చి పార్టీకి తీసుకునే వ్యక్తి మాజీ ఎమ్మెల్యే నరేందర్. వివిధ పార్టీల నుండి డబ్బులకు విలువ కట్టి పార్టీలకు తీసుకునేవాడే నరేందర్ అని. కొప్పుల క్రాంతి , చిప్ప వెంకటేశ్వర్లు ,రాజనాల శ్రీహరి, మసూద్, రామ్ కి యాదవ్, వంటి వాళ్లకు డబ్బులు ఇచ్చి పార్టీలోకి తీసుకున్నావనీ మాజీ ఎమ్మెల్యే నరేందర్ వ్యవహారం పాత ఇనప సామాన్లు కొంటాం అమ్మే వ్యక్తిలాగా తయారయిందనీ వాడవాడలో తిరుగుతూ పార్టీలకు తీసుకొచ్చుకున్న ఘనత నీదనీ కార్పోరేటర్లు అందరినీ బానిసలాగా వాడుకున్నావు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

పదవులను అవసరాల కోసం వాడుకునే పార్టీ కాంగ్రెస్



వార్త 2లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 3 మే 2024 పేజీలు : 8


# కదిలిన కాంగ్రెస్ జనసైన్యం

- డప్పు చప్పులు.. కోలాట నృత్యాలు
- రఘువీరుడికి అపూర్వ స్వాగతం
- మోతేలో కాంగ్రెస్ కు జనాదరణ



వార్త 2లో



మూడు రంగుల జెండా చేబూని... ఊరు, వాడా జన సైన్యంలా కదిలింది. డప్పు చప్పులు.. కోలాట నృత్యాలతో ఊరూరా జనం జేజేలు పలుకుతుండ్రు.



## పదిలో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

వార్త 8లో



## చిన్నారికి నివాళులర్పించిన జగదీష్ రెడ్డి

వార్త 8లో

## లెక్కింపు కేంద్రం తనిఖీ

### బారికేడ్లు, స్ట్రాంగ్ రూంల పరిశీలన



వార్త 8లో



## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

వార్త 2లో



## అదనపు బి.యు లకు ఎఫ్.ఎల్.సి. నిర్వహణ

వార్త 8లో

# పదవులను అవసరాల కోసం వాడుకునే పార్టీ కాంగ్రెస్

## ప్రజల మధ్య చిచ్చు పెట్టే పార్టీ బిజేపి
## చిన్న కరువుకే నీళ్లివ్వలేని
## చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్
## కృష్ణా,గోదావరి జలాల విషయం లో
## జరుగుతున్న అన్యాయం తెలంగాణ
## సమాజానికి అర్థమైంది
## రాబోయే సంకీర్ణ ప్రభుత్వం లో
## బిఆర్ యస్ దే కీలకపాత్ర

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి:**

నల్లగొండ లో గులాబీ దూకుడు కేసీఆరే కావాలంటున్న సబ్బండ వర్ణాలు. నల్లగొండ, భువనగిరి పార్లమెంటు స్థానాల్లోనూ జోరుగా ప్రచారం.ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గులాబీ శ్రేణులు.సూర్యాపేట లోని 20 వ వార్డ్ లో గడప గడప కు ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులకు అడుగడుగునా. జనాదరణ.తలకిందులవుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అంచనాలు.ప్రజా అవసరాలను పక్కన పెట్టి, పదవులను సొంత అవసరాలకోసం వాడుకు నే పార్టీ కాంగ్రెస్ అయితే,ప్రజల మధ్య చిచ్చు పెట్టే పార్టీ బిజేపి అని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారం నల్లగొండ జిల్లా లో జోరుగా కొనసాగుతుంది. నల్లగొండ భారాసా అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి కి మద్దతుగా సూర్యాపేట పట్టణం లోని 20 వార్డ్ లో ఇంటి ఇంటి ప్రచారం జగదీష్ రెడ్డి నిర్వచించారు. అనంతరం మాట్లాడుతూ చిన్న కరువుకే నీళ్లివ్వలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని మండి పడ్డారు. కృష్ణా,గోదావరి జలాల విషయం లో జరుగుతున్న అన్యాయం, మోడీ - రేవంత్ కుమ్మక్కు వ్యవహారం, తెలంగాణ సమాజానికి అర్థమైంది అన్నారు. కేసీఆర్ ఉండటమనేది చారిత్రక అవసరం అన్న జగదీష్ రెడ్డి , వారి అవసరాన్ని గుర్తించి తెలంగాణా ప్రజలు బిఆర్ఎస్ శ్రేణులకు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు.రాబోయే సంకీర్ణ ప్రభుత్వం లో బిఆర్ యస్ దే కీలకపాత్ర గా ఉండబోతుందన్నారు. కాంగ్రెస్ , బిజేపి లకు ఓటు వేయడమంటే మనల్ని మనమే మోసం చేసుకోవడమే అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా రెండు స్థానాల్లో బారసా గెలుపు ఖాయం అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పేరుమల్ల అన్నపూర్ణమ్మ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ బీ ఆర్ఎస్ నాయకులు వల్దాస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,రైతులకు క్వింటాకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పిందని,ఇప్పుడు దాని ఊసే లేదని,రైతు బంధు ఏం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నీళ్ళు లేక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది అని ధ్వజమెత్తారు,కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసమే పార్టీ మారారు అని,కార్యకర్తలు ఎవరు అధైర్య పడకుండా నల్లగొండ జిల్లా పార్లమెంటు అభ్యర్థి కంచర్ల క్రిష్ణా రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలి అని,పార్టీ కోసం కష్టపడేవారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణా రెడ్డి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుర్ర సేవ్య నాయక్,ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్,మండల నాయకులు మాజీ సర్పంచ్ కొత్త మర్రెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్,కో ఆప్షన్ సభ్యుడు షేక్ బాబు జాని,ఎంపిటిసి పేర్ల లింగయ్య,మాజీ ఎంపీటీసీ మెగావత్ చందు నాయక్,మాజీ సర్పంచులు కుర్ర భీమా నాయక్, కుర్ర పకీర నాయక్,తుమ్మల కొండలు,బిఆర్ఎస్ నాయకులు రామ్ చారీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కదిలిన కాంగ్రెస్ జనసైన్యం

## డప్పు చప్పులు.. కోలాట నృత్యాలు
## రఘువీరుడికి అపూర్వ స్వాగతం
## మోతేలో కాంగ్రెస్ కు జనాదరణ

**కోదాడ, అక్షిత ప్రతినిధి :**




మూడు రంగుల జెండా చేబూని... ఊరు, వాడా జన సైన్యంలా కదిలింది. డప్పు చప్పులు.. కోలాట నృత్యాలతో ఊరూరా జనం జేజేలు పలుకుతుండ్రు. సుదీర్ఘ రాజకీయానుభవం గడించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీరారెడ్డికి ఊరూరా జనం దండులా కదులుతుండ్రు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కుందూరు రఘువీరారెడ్డికి పల్లె, పట్నం తేడా లేకుండా ప్రతి ఊర్లో చక్కటి ఆదరణ లభిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుంగు శిష్యుడుగా ఉన్న







రఘువీరారెడ్డికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. రాష్టంలోనే చక్కటి పేరొంది యుండి ఉమ్మడి నల్గొండ జిల్లాలోననూ తిరుగులేని రాజకీయ చతురత కల్గిన జానారెడ్డి తనయులను రాజకీయ అరంగ్రేటం చేయించారు. ఇప్పటికి కుందూరు జైవీర్ రెడ్డి నాగార్జున సాగర్ కు ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తుండగా మరో తనయుడు రఘువీరారెడ్డిని పార్లమెంటు బరిలో నిలిపారు. కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న నల్గొండ పార్లమె ంట్ కావడంతో పాటు తండ్రికి ఉన్న పరిచయాలు, రాజకీయ చతురత మరింత ఉపయుక్తం కానుంది. దేవరకొండ.. మిర్యాలగూడ, నల్గొండ, సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ అసెంబ్లీల వరిధికి గాను ఒక్క సూర్యాపేట మినహా అన్ని అసెంబ్లీ స్థానాలను హస్తగతం చేసుకున్న సంగతి విధితమే. ఇదే ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ప్రతిష్టాత్మకంగా భావించి రఘువీరారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రతి పల్లె, పట్నం బాటపట్టారు. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు అఖండ స్వాగతం పలుకుతుండ్రు. డప్పు చప్పులు, కోలాటాలు, నృత్యాల నడుమ రఘువీరారెడ్డి ప్రచార సరళి సాగుతుంది. ఆయా కార్నర్ మీటింగ్ ల్లో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో పాటు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఆయా అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు ప్రచార పర్వంలో తలమునకలయ్యారు. ఎండవేడిమి ఎక్కువగా ఉండడంతో ఆయా పల్లెల్లో ఉదయం, సాయంత్ర%శీ% వేళల్లో ప్రచారాన్ని సాగిస్తూ కాంగ్రెస్ చేపట్టిన ఆరు గ్యారంటీల అమలుకు తోడు మరిన్ని హామీలిస్తూ ప్రచారాన్ని చేవడుతుండ్రు. గురువారం కోదాడ నియోజకవర్గంలోని మోతే మండలంలో రఘువీరారెడ్డి ప్రచార యాత్ర సాగింది. రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి మతపరమైన రాజకీయాలతో లబ్ధిపొందాలని చూస్తుందని, తెలంగాణకు మోదీ, అమిత్ షా లు చేసేందేమిలేదన్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే.... రిజర్వేషన్లను రద్దు చేస్తుందన్నారు. అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కులేదన్నారు. ఎస్ఆర్ఎస్ఐ ప్రాజెక్టు నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ తో మోతే మండలానికి నీళ్లందిస్తామన్నారు. మాజీ మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ మోతె మండలంతో తనకు విడదీయరాని అనుబంధముందని, తన తనయుడు రఘువీరారెడ్డికి అత్యధిక ఓట్లేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. పేదలందరికి రేషన్ కార్డులు, ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామన్నారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల కష్ట%శీ%తోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. మోతె మండలానికి రూ.40 కోట్లు మంజారవ్వడం సంతోషంగా ఉందన్నారు. రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్లకు పంపాలన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ వ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి మాట్లాడుతూ ఎక్కడకు వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారన్నారు. ప్రజల మేలు మరిచిపోనన్నారు. బిజెపి, బిఆర్ఎస్ లను మట్టికరపించాలని, కాంగ్రెస్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. నల్గొండ పార్లమెంట్ ను అన్నిరంగాల్లో అభివృద్ది చేసి అగ్రగామిగా నిలుపుతామన్నారు.

# అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుని నిజమైన బాధితులకు న్యాయం చేయాలి. నార్లగిరి రామలింగం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కడిపికొండ రెవెన్యూ గ్రామం శివారులో 10 సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు సర్వేనెంబర్ 46 లో ఇవ్వడం జరిగిందనీ. బిజెపి నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం అన్నారు. ఈ సర్వే నెంబర్లు కొంత మంది కబ్జా దారులు ఏకమై అక్రమ నిర్మాణాలు కడుతున్నారనీ. దీనికి సంబంధించి స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని, ఎమ్మార్వో ని అలాగే మదికొండ పోలీస్ సిఐ కి కలిసి అక్రమ నిర్మాణాల గురించి తెలియజేయడం జరిగిందనీ. దీనికి సానుకూలంగా స్పందించి అక్రమ నిర్మాణాలకు నోటీస్ అందజేశారనీ. ఇలాంటి నిర్మాణల పైన ప్రభుత్వం చట్టపరమైన శిక్షలు విధించాలని కోరుకుంటున్నాననీ అక్రమ నిర్మాణాలు ఈ 46వ సర్వే నెంబర్లు జరుగుతుంటే చూస్తూ ఊరుకోమనీ ప్రత్యక్షంగా చర్యలకు పాల్పడతామనీ ప్రభుత్వ భూమిలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో మసీదులు కట్టరాదని తెలిసి కూడా ఆర్థిక బలంతో అంగ బలంతో కొంతమంది జిల్లా అధికారులు పరోక్షంగా ప్రత్యక్షంగా ఒక వర్గానికి మద్దతు పలకడం చాలా దారుణమని ఒక వర్గానికి మద్దతు తెలిపితే భవిష్యత్తులో జరిగే ప్రతి చర్యలకు మీరే బాధ్యత వహిస్తారనీ. గతంలో కూడా ఈ సర్వే నెంబర్లు చర్చి నిర్మాణం జరిగిందనీ దీనికి సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మానాల పై చర్యలు తీసుకోవాలనీ నోటీసులు జారీ చేశారన్నారు ఈ కార్యక్రమం లో పట్టా దారులు బాదితులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రామస్వామీఇటీవల మరణించగా, గురువారం నాడు వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించా రు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండల నాయకులు ఏసీ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాందాటి సుదర్శన్ రెడ్డి గ్రామ ఎంపీటీసీ రాధమ్మ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చేరాకూరి నాగేశ్వర్ రావు గ్రామ పార్టీ అధ్యక్షులు కాందికట్ల యాకయ్య గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చిర్ర నాగరాజు ముఖ్య నాయకులు కార్యకర్తలు అడ్డురి మురళి బోనగిరి సంపత్ గాదె కౌసల్య చిర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణంలో చూచి చూడనట్టు వ్యవహరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

## పెట్రోల్ బంక్ నిర్మాణంలో కబ్జాకు గురవుతున్న కల్వర్టు

## కల్వర్టు కబ్జాకు గురవుతే కటియన్ ఆశ్చర్యలు తీసుకుంటామన్న ఇరిగేషన్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంచాల రోడ్డు నందు భారత్ గ్యాస్ గోడౌన్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా కల్వర్టును కబ్జా చేసి స్థానిక మున్సిపల్ అధికారులచే ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం హెచ్ఎండిఏ పర్మిషన్లు ఉన్నాయని చెప్పుతూ నిర్మాణ కార్యక్రమాలు చక చక జరుపుతున్నారు. ఈ స్థలలో కల్వర్టు ఉందని కల్వర్టుకి అడ్డంగా పెట్రోల్ బంక్ నిర్మాణం జరుగుతుందని స్థానిక ఇరిగేషన్ శాఖ ఏ ఈ రాజ్యలక్ష్మిను, ఆర్ అండ్ బి ఏ ఈ వినోద్ కుమార్ ను వివరణ కోరగా మేము బంకు స్థలాన్ని పరిశీలించి కల్వర్టు ఆక్రమణకు గురైనట్లు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గురువారం రోజు అక్షిత పత్రికలో గ్యాస్ గోడౌన్ పక్కనే పెట్రోల్ బంక్ అనే కథనానికి మున్సిపల్ సిబ్బంది నామమాత్రంగా పర్యవేక్షించి నిర్మాణ పనులను ఆపివేయాలని సూచించగా కొద్దిసేపు వారి ముందు ఆపినట్లు చేసి యధావిధిగా పెట్రోలు బంకు నిర్మాణ పనులను కొనసాగించడం జరిగింది. సాధారణంగా మున్సిపల్ అధికారులు సామాన్యులు గృహ నిర్మాణ పనులు చేపట్టగానే బఫర్ జోన్ కానీ, ఎఫ్ టి ఎల్ గాని, విద్యుత్ హై టెన్షన్ స్తంభాలకు దగ్గరగా ఉంటే పనులు మొదలు పెట్టగానే ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణ పనులు ఆపించే మున్సిపల్ అధికారులు ఈ బంక్ విషయంలో మాత్రం హెచ్ఎండిఏ పర్మిషన్ ఉందని నిర్మాణ పనులను ఆపడానికి మాకు ఎలాంటి హక్కులు లేవని తెలపడం శోచనీయంగా మారింది. ఇంత జరుగుతున్న పౌర సరఫరాల శాఖ అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారనీ స్థానిక ప్రజలు వాపోతున్నారు.



# మియాపూర్ డివిజన్ లో సత్యం రావు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ఎన్నికల ప్రచారం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ళపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు ప్రత్యేక ప్రచార సారథి గా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో గల టాకీ టౌన్ నుండీ విడియా కాలనీ, టేకు నర్సింహనగర్, చిరంజీవి నగర్ , ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ విలేజ్ లలో డప్పు వాయిద్యాలతో , బాణా సంచా కాల్చి మహిళలు బోనం ఎత్తుకుని వినూత్నంగా ప్రదర్శన చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయండి, రంజిత్ రెడ్డి ని గెలిపించండి అంటూ నినాదాలు చేస్తూ గురువారం రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు, రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను చూసి ఎంపీ గా రంజిత్ రెడ్డి కి ఓటు వేయండి కాంగ్రెస్ పార్టీ కీ మద్దతు ఇవ్వండి అని ఆయన ఇంటింటికీ తిరుగుతూ ఓటరులను అభ్యర్థించారు. ఈ కార్యఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రతిభ, మీనా లు బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృష్ణ, కాట నరసింహా గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ , రాజి రెడ్డి స్టేట్ మైనారిటీ వైస్ చైర్మన్ మహ్మద్ జమీర్, రంగా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి భరత్ గాంధీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మైనారిటీ సెల్ నాయకులు జమీల్, సినియర్ నాయకులు మన్నెపల్లి సాంబశివ రావు, మియాపూర్ డివిజన్ నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, రాంబాబు, సురేష్ యాదవ్, ప్రవీణ్ , నవీన్, మధు ల తో పాటు అశేషమైన మహిళలు, యువత భారీగా తరలి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఎన్నినకల విధుల్లో భాగంగా రూట్ మొబైల్ అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**




ఎన్నికల నిర్వహణలో రూట్ మొబైల్ విధులు ప్రధాన్యమైనవి అని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఈరోజు అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా కలిసి జిల్లా పోలీసు కార్యాలయం నందు నల్గొండ పార్లమెంట్ పరిధి సూర్యాపేట, తుంగతుర్తి అసెంబ్లీ సిగ్మెంట్ల పరిధి రూట్ మొబైల్స్ డ్యూటీ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై సలహాలు, సూచనలు అందించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని అన్నారు. ఎన్నికల రూట్ ల నందు విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ముఖ్యంగా ఆ మార్గం పై, ఆ మార్గంలో వచ్చే గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాలు మొదలగు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి, వాటి స్థితిగతులపై నిశిత పరిశీలన ఉండాలని ఆదేశించారు. సెక్టార్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులు ఎవ్వరూ ఉన్నారు, వారి అధికారిక ఫోన్ నంబర్ల, వివరాలు కలిగి ఉండాలి అన్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో, మార్గంలో ముఖ్యమైన విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరిలించడం, ఎన్నికల అనంతరం స్ట్రాంగ్ రూమ్ లకు తరలించడం విధులు కూడా రూట్ మొబైల్ సిబ్బందికి చాలా ముఖ్యమైనవి తెలిపినారు. ఎలాంటి అవరోధాలు లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అని, పోలింగ్ విధులలో ఉన్న సిబ్బందితో సమన్వయం కలిగి ఉండాలని తెలిపినారు. సమస్యలు వస్తె సంభందిత పై అధికారుల దృష్టికి, సెక్టార్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అని కోరినారు. పోలింగ్ కేంద్ర అధికారి అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రాల లోకి సిబ్బంది వెళ్ళవద్దు అని ఎస్పి గారు సూచించారు. మొబైల్ ఫోన్స్ ను పోలింగ్ కేంద్రాల లోకి అనుమతించవద్దు అని కోరారు. పోలీస్ నోడల్ అధికారులు తమ పరిధిలో సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు నిర్వహణపై దిశానిర్దేశం చేయాలని, పరిస్థితులకు తగ్గట్టు సిబ్బందిని సమాయత్తం చేయాలని సూచించారు. ట్రబుల్స్ మాంగర్స్ ను కట్టడి చేయాలని, అక్రమ రవాణాపై నిఘా ఉంచాలని, ఓటరును ప్రభావితం చేసే ప్రలోబాలకు గురి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశం నందు అధనపు ఎస్పి నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, %ణుూా% లు రవి, మట్టయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, శ్రీను, రఘువీర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎలక్షన్ సెల్ %ూ×% లు, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గ %ూ×% లు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పరిష్కారానికై పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండీ జాహంగిర్ ను గెలిపించండి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



ప్రజా సమస్యల కోసం, నిస్వార్థంగా, నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి ఎండీ జాహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై, ప్రజలందరు ఓటు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ప్రజలను కోరారు. జనగామ పట్టణం లోని నాగుల కుంట శివాలయం వీది లొ ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ముప్పైఐదు సంవత్సరాలు గా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సాగునీరు, త్రాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం పై పూర్తి అవగాహన కలిగిన, ప్రజల నాయకుడు అని, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ, ప్రజా పోరాటాలే దిన చర్యగా, నిరంతరం ప్రజలలో ఉంటూ, ప్రజల కష్టాలు తెలసిన నాయకు డుగా ప్రజలు అందరించి గెలిపిస్తే, సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటి కైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చెయ్యాలని లేని పక్షంలో, భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువాదాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య బాల్నే వెంకట మల్లయ్య కళ్లెపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కట్కూరులో హెూరెత్తిన బిజెపి ఇంటింటి ప్రచారం పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా మండలం బచ్చన్నపేట మండల కట్కూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఓబిసి మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ మరియు ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రామయ్య మరియు బూత్ 107,108 బుల్లి ఐలయ్య వడ్డరి నరసయ్య ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బచ్చన్నపేట మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ప్రతినిత్యం పనిచేసే ఏకైక నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని అన్నారు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామంలో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందని నేడు ప్రచారానికి వెళితే ప్రజలే స్వచ్ఛందంగా ఈసారి మా ఓటు నరేంద్ర మోడీకి అంటూ ముందుకు రావడం సంతోషదాయకమన్నారు ఈ కార్యక్రమంలో గుజ్జుల బాలకృష్ణ బల్ల దామోదర్ మహిళా కార్యకర్త రూప గారు అలాగే అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# వరంగల్ లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నేత...



**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లో శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా. ఆలయంలో ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్.అనంత స్వామి ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, మాజీ వార్డు సభ్యులు నరసింహ, 24, 25 వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మన్, 25వార్డు యూత్ ప్రెసిడెంట్ భార్గవ్, నాయకులు కోటేశ్, శ్రీనివాస్, నరింహ, కిరణ్, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చిన ముస్లిం పెద్దలు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రానికి చెందిన మజీద్ ఏ నూర్ సదర్ సాహెబ్ మహ్మద్ హుస్సేన్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్లిం నాయకులు గురువారం నాడు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి ముస్లింల ప్రధాన సమస్యలు, చెయ్యాల్సిన అభివృద్ధి పనుల గురించి వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించినా ఎమ్మెల్యే త్వరలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మజీద్ ఏ నూర్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రజాక్ కోశాధికారి ఎండి యూసుఫ్ కమిటీ సభ్యులు ఫెరోజ్, అఫ్రోజ్, షకిల్, వసీం, హఫీజ్ సాహెబ్ ఎండీ అమీర్,ముస్లిం సోదరులు కమురోద్దీన్, ఎండీ అక్బర్,షకీల్, రియాజ్, మైపాషా, మాల్సుర్,ఎండీ మహమూద్,షకీల్, హైమద పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పిసిసి మైనార్టీ నాయకుడ అయూబ్ పుట్టిన రోజు వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



తెలంగాణ పీసీసీ మైనార్టీ నాయకుడు అయబ్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకలో కేక్ కట్ చేసి మిత్రులతో సంతోషం పంచుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను నూతన్ బాబు,కార్పొరేటర్ పుర్కాన్, ఖుర్షీద్ ఖుర్షీద్ జన్ను రవి, మహమ్మద్ పాషా, మహమ్మద్, మహమ్మద్ తాజ్మల్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కిన్నెర రవి, జన్ను వేణు, కోడెం దినేష్, పెండ్యాల కిషన్,లు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాలు ఆందోళన కల్గిస్తున్నాయి

## కొడారి వెంకటేష్. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**




తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, 25 వ స్థానానికి పరిమితం కావడం చాలా ఆందోళన కలిగించే అంశమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని సూర్యాపేట 06 వ స్థానంలో, నల్లగొండ 09 వ స్థానంలో ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా 25 వ స్థానంలో ఉండడం తల్లిదండ్రులను, బాలల హక్కుల సంఘం నాయకులను బాధించే అంశమని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మొత్తం 9,108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 8,237 మంది విజయం సాధించారని, 871మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం 39 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత రావడం చాలా విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుటకు, మార్కుల శాతం ను పెంచుటలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. తుర్కపల్లి మండలం గందమల్ల ప్రభుత్వ పాఠశాలలో 14 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలని ప్రభుత్వం గత సంవత్సరం జులై నెలలో పోచంపల్లి మండలం లోని పోచంపల్లి,జూలూరు, ఇంద్రియాల, వంక మామిడి హైస్కూల్లల్లో సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి 8,9,10 తరగతుల విద్యార్థులకు 75 ఇంచుల ఎల్ ఈ డి స్క్రీన్ పై డిజిటల్ విద్యను అందించారు. ఐనా ఆ మండలంలో మొత్తం 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించక పోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. పేద, మద్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విద్యను సక్రమంగా అందించని కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యలో వెనుకబడి పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ గూటికి కూసుమంచి ఎంపీపీ

## -వైస్ ఎంపీపీ సహా పలువురు సర్పంచ్ లు పలువురు నాయకులు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కూసుమంచి మండలంలో బీఆర్ఎస్ కు పెద్ద్ షాక్ తగిలింది. ఆ పార్టీ నియంత పోకడలు నచ్చట్లేదు అని కీలక నేతలు కాంగ్రెస్ గూటికి చేరారు. ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ కు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆహ్వానించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగర్ పార్టీ కార్యాలయం లో ప్రసాద్ రెడ్డి సమక్షంలో వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ తో పాటు పలువురు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు కాంగ్రెస్ లో చేరారు.బీ ఆర్ ఎస్ విధానాలు పై నాయకుల పోకడలు నచ్చక తాము బయటకు వచ్చినట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనన్న ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురా%శ్% రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించుకుంటాని కొత్తగా పార్టీ లో చేరిన నాయకులు అన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో పార్లమెంట్ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఛైర్మెన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో దాదాపుగా 15 సీట్లు గెలిచి సోనియా గాంధీ కి కానుకగా ఇస్తామని ఇండియా కూటమి ద్వారా విడుదల చేసిన మేనిఫెస్టోలో పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా మేనిఫెస్టో ఉందని దేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎదురు చూస్తుందని రామకృష్ణ అన్నారు. పాంచ్ న్యాయ్ పచ్చిస్ గ్యారెంటీలు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని బిజెపి లాగా అబద్ధాలడి ధనవంతులకే దేశాన్ని కట్టబెట్టడం బిజెపికే సాధ్యమని భారత దేశాన్ని భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పకుండా రావాల్సి ఉందని దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీ ని జూడో యాత్ర ద్వారా గమనించారు ప్రధానిగా రాహుల్ గాంధీ దేశాన్ని కాపాడతారని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు ఎంపీ పసునూరి దయాకర్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ వరంగల్ లోక్సభ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ జిల్లా అధికార ప్రతినిధి శేఖర్ రావు పర్వతగిరి మండల అధ్యక్షులు అనిల్ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ యం వి లాజరెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు శిక్షణ

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

హజ్ యాత్రకు వెళ్ళే వారికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అరేబియా ఇమ్మద్దులుం మదర్స లో మౌలానా బది ఉజ్జమ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా మౌలానా బది ఉజ్జమ వరంగల్ జిల్లా, ఖమ్మం జిల్లా నుండి హజ్ యాత్ర వెళ్ళే వారికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మక్కా మునర్వ లో పాటించే నియమాలు తెలిపారు. హజ్ యాత్ర వెళ్ళే సమయంలో కావాల్సిన సదుపాయాల గురించి, హజ్ యాత్రకు వెళ్ళే సమయంలో చదవాల్సిన దువాలు వాటి గురించి అవగాహన కల్పించారు. అదే విధంగా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల మదర్సా మౌలానా ముఫ్తీ మజ్రుద్దిన్ కష్మీ కూడా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. దాదాపు 50మంది హాజీలు ఈ సదస్సుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా జమ మసిద్ సదర్ షైక్ రజ్జబ్ అలి, నయాబ్ సదర్ షేఖ్ జానీ మియా, మసిద్ కమిటీ సభ్యులు షేఖ్.జానీ మియా, యూత్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ సబ్దర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్.షానవాజ్, ఉపాధ్యక్షులు సయ్యద్. అవెజ్, కోశాధికారి షేఖ్.పాషా, కమిటీ సభ్యులు మొహమ్మద్.జావేద్ ఖాన్, మొహమ్మద్ ఘని, మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ గౌస్, షేఖ్. వాలి, షేఖ్ రహీమ్, మొహమ్మద్ యాదుల్ ఖురేషి, సయ్యద్. అఫ్రిద్, మౌలానా సయ్యద్, అబ్దుల్ కరీం, మౌలానా మొహమ్మద్ అఫ్జల్, అఫిజ్ సయ్యద్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యత ఓటు తో పట్టభద్రులు గెలిపించాలని జనగాం జిల్లా సీనియర్ తీన్మార్ మల్లన్న టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. గురువారం తీన్మార్ మల్లన్న ను అయన కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలవగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగాం జిల్లా అంటే నాకు ఎనలేని ప్రేమ అని ఎమ్మెల్సీ గా గెలవగానే జిల్లా లోని ప్రతి పట్టభద్రునికి అన్ని విధాలా అండగా ఉంటానని అయన అన్నారని శ్రీనివాస్ తెలిపారు.. గతం లో ప్రజా సమస్యల పై పోరాటం లో భాగంగా ఎన్నో కేసులను ఎదుర్కొని ఈ రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ గా ముందుకు వస్తున్న తరుణం లో భారీ మెజారిటీ తో తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని తుప్పతి శ్రీనివాస్ అన్నారు.. కార్యక్రమం లో నాయకులు మచ్చ సందీప్ , గుండె శ్రీశైలం , ఓరుగంటి ప్రసాద్ రెడ్డి ,రాకేష్ రెడ్డి , రాజు పాల్గొన్నారు ..



# బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు మెప్మా సిబ్బంది

## హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**వరంగల్, అక్షిత బ్యూరో:**





బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు మెప్మా సిబ్బంది అని హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అభిప్రాయ పడ్డారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106-వరంగల్ (తూర్పు)నియోజక వర్గానికి సంబంధించి స్వీప్-2024(సిస్టమాటిక్ఓటర్ ఎడ్యుకేషన్ %ఆ% ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్లో మెప్మా విభాగానికి చెందిన (రిసోర్స్ పర్సన్) ఆర్ పి లు ఎస్ హెచ్ జీ లకు ఓటరు అవగాహన కోసం ఏర్పాటు చేసిన మెహందీ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి హన్మకొండ అదనపు కమిషనర్ కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయి లోకి తీసుకెళ్లడం లో మెప్మా కు చెందిన ఆర్ పి లు స్వయం సహాయక మహిళ బృంద సభ్యులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని వారు బ్రాండ్ అంబాసిడర్ లని, స్వీప్ కార్యక్రమం లో భాగం గా వినూత్నంగా మెహంది పోటీల ద్వారా ఓటర్ల లో చైతన్యం కల్పించడం అద్భుతం అని ఇలాంటి కార్యక్రమాలకు తోడు పిల్లలకు ఆటల పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేసి ఓటరు చైతన్యం కల్పించవచ్చునని, ఎన్నికలకు ఇంకా 11 రోజులే మిగిలి ఉన్నందున ఇదే పంతాను కొనసాగించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మెహందీ పోటీలలో 93 మంది పాల్గొనగా అందరికీ అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ఆర్పీలు స్వయం సహాయక మహిళ బృందాల సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి బల్దియా అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్ సెక్రటరీ విజయలక్ష్మి సి డి పి ఓ విశ్వజ టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ గౌడ్ టి ఎం సి రమేష్ సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ

## కేంద్ర. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, వరంగల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య, సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్, సిపి అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్ సైని, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింఘా,డి ఆర్ ఓ శ్రీనివాస్, డిసిపి అబ్దుల్ బారీ లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాల తో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగునీరు, మెడికల్ కిట్లు, ఓ ఆర్ ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీ ఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్ల కు ఎఫ్ ఎల్ సి నిర్వహిస్తున్నట్లు,పూర్తి కాగానే రాండమైజ్షన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ, వరంగల్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని,అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, చేశామని తెలిపారు.

# ఘనంగా ముగిసిన బేతాళ స్వామి జాతర బండ్ల ఊరేగింపు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

పూర్వకాలం నుండి ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే బేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భక్తులు తమ మొక్కుబడులు చెల్లింపుల్లో భాగంగా దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లను తిప్పుతారు. మెదక్ జిల్లా అల్లాదుర్గం లో గల బేతాళ స్వామి జాతర ఉత్సవాలు 11 రోజులు గా ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామం లో ఉన్న అన్ని అమ్మవారి గుళ్లకు రోజుకో దేవత కు బోనాలు సమర్పిస్తారు. అనంతరం బేతాళ స్వామి కి జాతర బండ్లు తిప్పుతారు. ముందు ఒకరు బండ్లు తిప్పకా, 5 రోజులకు పాసి బండ్లు అని తిప్పుతారు.ధీంతో జాతర ఉత్సవాలు ముగిసినట్లు భావిస్తారు. గురువారం రోజు పాసి బండ్ల ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా, హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర నుండి కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరై తమ మొక్కలు చెల్లించుకుంటారు.

# మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి దేహశుద్ధి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని ఉషోదయ కాలనీ గురువారం ఉదయం కాలనీ లోని పార్క్ వద్ద ఒక యువకుడు పార్క్ కు వచ్చే ఒక మహిళా పట్ల అసభ్యం గా ప్రవర్తించడంతో ఇది గమనించిన స్థానికులు ఆకాతాయి ని పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ యువకున్ని స్తంబానికి కట్టి వేసి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సకాలం లో చేరుకొని మహిళా పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆకాతాయి ని పెట్రోలింగ్ వాహనం లో పోలీస్ స్టేషన్ కు తరలించారు.సకాలంలో వెంటనే స్పందించిన కాలనీ యువకులను పోలీసు లు అభినందించారు.కాలనీ లలో అనుమానస్పదం గా ఎవరైనా తిరుగుతూ కనిపిస్తే 100 నెంబర్ కు డైల్ చేసి పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.వెంటనే స్పందించి న పోలీసుల కు కాలనీ వాసుల కృతజ్ఞతలు తెలియజేశారు.మహిళల పట్ల అసభ్యం గా ప్రవర్తించిన యువకున్ని పట్టుకున్న వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వడం తో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సిబ్బంది సమాచారం అందుకున్న వెంటనే చేరుకొని సదరు ఆకాతాయిని అదుపులోకి తీసుకోవడం తో కాలానివాసులు పోలీసులకు అభినందనలు తెలియజేశారు..



# మలబద్ధకం ప్రాణాంతకం కావొచ్చు తస్మాత్ జాగ్రత్త

## -ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్

## -మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధుడి ప్రాణాలు కాపాడిన యశోదాఆసుపత్రి వైద్య బృందం

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మంనగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన




విలేకరుల సమావేశంలో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ మలక్ పేట్ హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ డాక్టర్ ఎమ్. మణిశేఖరన్ మాట్లాడుతూ తీవ్రమైన మరియు దీర్ఘకాలిక మలబద్ధకం మల ద్వారానికి సంబంధించిన అనేక రకాలైన తీవ్రమైన సమస్యల్ని కలగజేయవచ్చు గుండెపోటు కార్డియాక్ అరెస్ట్ లాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చు అని అన్నారు.కొన్ని పరిస్థితుల్లో కేవలం తీవ్రమైన దీర్ఘకాలికమైన మలబద్ధకం వల్ల తలెత్తే ప్రాణాంతకమైన అనారోగ్య సమస్యలవల్ల రోగి ప్రాణం పోయే పరిస్థితికూడా తలెత్తచ్చు.నడుము వీత్తి కడుపు జననాంగం ప్రాంతాల్లో పట్టేసినట్టుగా ఉండడం నొప్పి కలగడం మల విసర్జన సమయంలో తీవ్రమైన అసౌకర్యం కలగడం నొప్పి కలగడం మలబద్ధకం సాధారణమైన లక్షణాలు. మలబద్ధకానికి సకాలంలో సరైన పరిష్కారం కనుగొనకపోతే మలంలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియా విషపదార్థాలు తిరిగి రక్తంలోకి చేరే ప్రమాదం ఉంటుందని తెలిపారు.దానివల్ల సెప్టిసిమియా అనే శరీరం మొత్తం ఇన్ ఫెక్షన్ వ్యాపించి విషతుల్యమయ్యే పరిస్థితి తలెత్తవచ్చు.మలద్వారం బైటికి చొచ్చుకురావడం వాయడం విపరీతంగా రక్తం చీము కారడం మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి ప్రమాదకరమైన పరిస్థితులకు మలబద్ధకం దారి తీయవచ్చు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో రోగిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ఆగమేఘాల మీద శస్త్ర చికిత్స చేయాల్సిన పరిస్థితి కూడా రావొచ్చని అన్నారు. ఒక్కోసారి ఇలాంటి పరిస్థితి ప్రాణాంతకం కూడా కావచ్చు. మలబద్ధకం సమస్యతో బాధపడేవాళ్లు తరచూ గట్టిగా పిట్టం కట్టినట్టుగా ఉండే మలాన్ని విసర్జించడానికి నానా అవస్థలు పడతారు.మల విసర్జన సమయంలో మల ద్వారం చివళ్లు పగిలి తరచూ రక్తం కారుతుంటుంది. మలబద్ధకంతో బాధపడేవారిలో ఎక్కువమంది వంగడానికి కూర్చోవడానికి నడవడానికి లేదా లైంగిక సంపర్కానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.వయసుతో నిమిత్తం లేకుండా ఈ సమస్య ఎవరికైనా రావచ్చు.కొన్ని అధ్యయనాల ప్రకారం నూటికి 16 శాతం మంది పెద్దలు మలబద్ధకం లక్షణాలు సమస్యలతో బాధపడుతున్నారని తేలింది.60 సంవత్సరాలకు పైబడిన వృద్ధుల్లో మూడింట రెండు వంతుల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి అని అన్నారు.దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నవారిలో 30 నుండి 67 శాతం మందికి మలద్వారం బైటికి చొచ్చుకొస్తుంది.మల విసర్జన సమయంలో పెద్దప్రేగు టిష్యూ బైటికి చొచ్చుకొచ్చి తిరిగి లోపలికి వెళ్లకుండా అలాగే బైటే ఉండిపోతుంది.దీనివల్ల మల విసర్జన మరింత కష్టతరం అవుతుంది.సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం టిష్యూ శ్రీణించడం కణజాలం చచ్చుబడిపోవడం సరైన రక్త ప్రసరణ లేక కుళ్లిపోవడం లాంటి తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి.వైద్య పరిభాషలో దీన్ని గ్యాంగ్రేన్ అంటారు.దీనికి అత్యవసర శస్త్రచికిత్స చాలా అవసరం అని పేర్కొన్నారు. మలబద్ధకంతో బాధపడేవారు పేగు టిష్యూ బైటికి చొచ్చుకొస్తున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.మల విసర్జన సమయంలో మల ద్వారం చిట్లి రక్తస్రావం కావడం తరచూ ఆకస్మికంగా తీవ్రమైన కడుపునొప్పి రావడం ఊహించని రీతిలో శరీరం బరువు తగ్గిపోవడం గ్యాస్ జ్వరం వాంతులు వెన్నునొప్పి మలద్వారం వాపు మూత్ర విసర్జన స్తంభించిపోవడం లాంటి లక్షణాలను గమనించగానే రోగి వెంటనే సరైన వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం ఉందన్నారు. మలద్వారం వాచిపోయి విపరీతంగా రక్తస్రావం అవుతూ మూత్ర విసర్జన పూర్తిగా స్తంభించిపోయిన 60 సంవత్సరాల వృద్ధుడిని అతని బంధువులు హైదరాబాద్ మలక్ పేటలోని యశోదా ఆసుపత్రికి తీసుకొచ్చారు.ఆ రోగి దీర్ఘకాలంగా మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నాడు.4 నెలలుగా మలద్వారం బైటికి చొచ్చుకొచ్చి వాచిపోయి రక్తస్రావం అవుతున్న స్థితిలో తను విపరీతంగా బరువు తగ్గిపోయాడు.ఆసుపత్రికి వచ్చేనాటికి 3 రోజుల నుండి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం వల్ల తీవ్రమైన నొప్పిని అనుభవిస్తూ మల విసర్జన చేయలేకపోతున్నాడు.ప్రేగులో మలం పెద్దఎత్తున పేరుకుపోయి మూత్రాశయాన్ని నొక్కేయడంతో మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది.వైద్య పరీక్షల్లో ఆ రోగికి మలద్వారం తీవ్రస్థాయిలో బైటికి చొచ్చుకొచ్చి వాచినట్టుగా తేలింది.దాదాపు 15 సెంటీమీటర్ల మేర బైటికి చొచ్చుకొచ్చిన మలద్వారం విపరీతంగా వాచిపోయి తీవ్రస్థాయిలో మంటపుడుతోంది.మల విసర్జన చేయలేని స్థితిలో లోపల పేగులో పెద్ద ఎత్తున మలం పేరుకుపోవడంవల్ల మూత్రాశయం బాగా ఒత్తుకుపోయి అతనికి మూత్ర విసర్జన కూడా స్తంభించిపోయింది.అలాంటి స్థితిలో యశోదా ఆసుపత్రి వైద్య బృందం తో ప్రముఖ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ డాక్టర్ ఎమ్.మణిశేఖరన్ అత్యవసర శస్త్ర చికిత్స చేసి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారాన్ని కత్తిరించి కుట్లువేసి రోగి ప్రాణాలను కాపాడారు. యూరాలజిస్ట్ సిస్టోస్కోపీ చేసి బైటికి చొచ్చుకొచ్చిన మల ద్వారం స్థితిని పరిశీలించారు.వారం రోజుల తర్వాత ల్యాప్రోస్కోపిక్ విధానంలో మెష్ రెక్టోపెక్సీ చేశారు.తర్వాత 3 నెలలపాటు రోగిని పరిశీలించిన వైద్యులు తర్వాత థెరిచ్ వైర్ ని తొలగించారు.ఆ తర్వాత రోగి ఎలాంటి అనారోగ్యపరమైన సమస్యలూ లేకుండా మల బద్ధకం సమస్యనుండి మూత్ర విసర్జన స్తంభన సమస్యనుండి పూర్తిగా కోలుకున్నాడు అని తెలిపారు.నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు యశోదా ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు కూడా మరో చక్కటి ఉదాహరణ అని అన్నారు.హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని డైరెక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ కె శ్రీనివాసరెడ్డి శ్రీనివాస్ చిదుర తెలిపారు.మరిన్ని వివరాలకోసం ఈ క్రింది నెంబర్లను ( ఎ.వాసుకిరణ్ రెడ్డిని )9705771230 / 9949998378 సంప్రదించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో పేషంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉపాది హామీ పతకం సాదించిన సిపియంను గెలిపించండి

**సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ఉపాధి హామి పతకం తెచ్చిన సిపియంకు వ్యవసాయ కూలీలు ఓటు వేసి ఉపాది హామీ పతకాన్ని కాపాడుకోవాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. కక్కిరేణి గ్రామంలో భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యం.డి జహాంగిర్ గెలుపు కోసం ఉపాధి కులీలను ఓట్లు అభ్యర్థించి మాట్లాడుతూ సిపియం చొరవతో యుపిఎ ప్రభుత్వం హయాంలో ఉపాది హామి పతకాన్ని దేశవ్యాప్తంగా తీసుకువచ్చి వ్యవసాయ కూలీలకు జీవనోపాదిని కల్పిస్తుందన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజేపి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు.నిధులను పక్కదారి పట్టిస్తూ గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుంది.రోజు కనీస కూలీ 500 రూ. చెల్లించాల్సిన ప్రభుత్వం కేవలం 150రూ.కూలీ ఇస్తుండటం ఏంటని అన్నారు. సంవత్సరానికి రెండు వందల రోజులు పని కల్పించాలన్నారు. ఉపాధి హామి పతకం పకడ్బందిగా అమలు కావాలంటే సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ ను పార్లమెంటుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు,వేముల సైదులు,శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య,అప్పం సురేందర్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమలం పువ్వు గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**చేర్యాల,మే 02 అక్షిత ప్రతినిధి:**

భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో బీజేపీ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే, భువనగిరి బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ వారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు బండారి ఐలయ్య, యసరేని శ్రీనివాస్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి యసరేణి లక్ష్మీపతి,బీజేపీ నాయకులు రాళ్ళబండి తిరుపతి, బొజ్జ కృష్ణ ప్రసాద్, తౌట బాలాజీ, యసరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పదిలో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆర్మూర్ పట్టణంలో ఆల్ఫోర్స్ నరేంద్ర పాఠశాలకు చెందిన విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో పాటు ఒక జిపిఏ. ఐదుగురు 9.8 జిపిఏ,ఒక్కరు 9.7 జిపిఏ మిగతా విద్యార్థులు9 జిపిఏ పైగా సాధించారన్నారు. ఈ ఫలితాల పట్ల అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ, ఉపాధ్యాయుల నిరంతర కృషి తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు ఆల్ఫోర్స్ విద్యార్థులు చక్కటి ఉత్తీర్ణత సాధించడం వలన ఆర్మూర్ లోనే ప్రభంజనం సాధించామన్నారు.

## అన్ని అసెంబ్లీల్లో పోలింగ్ గంట పొడిగింపు ..కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఆదేశాలు జారీ చేయగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. లోక సభ ఎన్నికల పోలింగ్ ను ఈ నెల 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సిందిగా గతంలో ఎన్నికల సంఘం ఆదేశించిందని, అయితే ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని మరో గంట పొడగించాల్సిందిగా రాజకీయ పార్టీలు కోరిన నేపథ్యంలో వారి విజ్ఞప్తి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాలోని పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అందువల్ల లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ముఖ్యం గా జిల్లా ఓటర్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి మే 13 న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్ లో ఓటర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆమె కోరారు.

## అదనపు బి.యు లకు ఎఫ్.ఎల్.సి. నిర్వహణ.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాకు చేరుకున్న అదనపు బి.యు లను ఈవీఎంగోదాం లో ఎఫ్.ఎల్.సి చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న %వజఎ% గోదాం లో చేపట్టిన ఎఫ్.ఎల్.సి నిర్వహణను యస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలలో పోటీ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున ఎన్నికల సంఘం అదేశాలమేరకు జిల్లాకు 1200 అదనవు బి.యు లను తెప్పించి 12 మంది ఈ. సి. ఐ. ఎల్ ఇంజనీర్ల తో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి రోజు ఎఫ్.ఎల్.సి చేపట్టడం జరిగిందని తదుపరి ర్యాండమైజేషన్ అలాగే సెగ్రిగేషన్ తదుపరి నియోజక వర్గాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు వేణుమాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ శ్రీనివాస్, బి.ఆర్.ఎస్. పార్టీ నుండి సవరాల సత్యనారాయణ, బి.జే.పి. నుండి అబిడ్, బి.యస్.పి. నుండి స్టాలిన్ లు ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఏ.ఓ సూదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లెక్కింపు కేంద్రం తనిఖీ





## బారికేడ్లు, స్ట్రాంగ్ రూంల పరిశీలన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేయనున్న లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని గురువారం కేంద్ర ఎన్నికల పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి, కళ్యాణ్ కుమార్ దాస్, ఆమోగ్ జీవన్ గాంకర్లు జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తిలతో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు హాళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి ఓట్ల లెక్కింపుకు వినియోగించనున్న టేబుల్లు, పోలింగ్ కేంద్రాలు, సిసి టీవీల ఏర్పాటు తదితర వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు .వీరి వెంట పోలీసు అధికారులు, సర్వే



ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు,ట్రాన్స్ కో ఎస్ ఈ చంద్రమోహన్,పి ఆర్ ఈ ఈ భూమయ్య,డి ఈ నాగయ్య,కలెక్టరేట్ఏ ఓ మోతిలాల్, తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ కు మాతృ వియోగం

### కుటుంబ సభ్యులకు భాస్కర్ రావు పరామర్శ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్నారం గ్రామం మాజీ సర్పంచ్ అంబటి వీరారెడ్డి మాతృమూర్తి అంబటి లింగమ్మ మృతి చెందారు. వృద్ధాప్యంతో ఆమె తన నివాసంలో బుధవారం సాయంత్రం చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు....లింగమ్మ నివాసానికి చేరుకున్నారు. ఆమె భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, స్థానిక



నేతలు ఉన్నారు.

**సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ....**

వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కాసర్ల సుధాకర్ రెడ్డి అనారోగ్య సమస్యలతో గురువారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని భాస్కర్ రావు సందర్శించారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాం రెడ్డి, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, జగన్, సైదులు, నాగిరెడ్డి, కత్తుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి నివాళులర్పించిన జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధిః**

ఈత కొట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి ఏడేళ్ల చిన్నారి బుదవారం మండల పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామంలో మృతి చెందారు. మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం చిన్నారి మణికంఠ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారి తల్లిదండ్రులు పబ్బు సతీష్ రేణుకలను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు ఉన్నారు.

## సెల్ఫీ పాయింట్ ఓటర్లకు స్వీప్ ప్రచారం

**ఆర్మూర్, అక్షర ప్రతినిధి :**

ఆర్మూర్ పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా గురువారం మునిసిపల్ పరిధి లో ఓటు ఆవశ్యకతను తెలిపేలా పలు కూడలిలలో జనసంద్రత ప్రదేశాలలో సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా తమ ఓటు హక్కును




వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డిఈ భూమేశ్వర్, ఏఈ రఘు, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఈఈ పూర్ణ మౌళి పాల్గొన్నారు.